https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 229 | కర్నూలు | బుధవారం, 3 జనవరి 2024
SREECHAKRA TELUGU DAILY
పేజీలు 12 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# ఎన్నికల ప్రచారానికి బాబు రంగం సిద్ధం

**5 నుంచి ప్రజల్లోకి వెళ్ళేలా ప్రణాళిక**

**పలు నియోజకవర్గాల్లో బహిరంగ సభలు**

**7న అచంట సభకు భారీగా ఏర్పాట్లు**

**అమరావతి, జనవరి2(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం వేగవంతం చేసింది. వచ్చే ఎన్నికల కోసం ఆపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రచారం ప్రారంభించనున్నారు. ఎన్నికలకు గడువు దగ్గరపడుతుండటంతో ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని తెలుగుదేశం పార్టీ నేతలు నిర్ణయించారు. దీనికోసం భారీ బహిరంగ సభలు నిర్వహించాలని పార్టీ ప్రణాళికలు సిద్దం చేసింది. జనవరి 5 నుంచి 29 వరకూ మొత్తం 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించను న్నారు. ఈ బహిరంగ సభల్లో చంద్రబాబు పాల్గొన నున్నారు. ఈనెల 18 మినహా మిగిలిన అన్ని రోజుల్లో సభలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. ప్రతి రోజూ రెండు సభలు జరగనున్నాయి. అయితే ఈ సభలకు రా.. కదలిరా అనే టీడీపీ నాయకులు పేరు పెట్టారు. ఇదే పేరుతోనే అన్ని సభలు నిర్వహిస్తామంటు న్నారు. ప్రతి సభలో చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగనున్నాయి. ఈ బహిరంగ సభలకు కొన్ని చోట్ల పవన్ కళ్యాణ్ కూడా పాల్గొనే అవకాశం ఉంది.టీడీపీ ఇదిలావుంటే అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 7న ఆచంటలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సభా స్థలి ఏర్పాట్లపై టీడీపీ నేతలు నిమగ్నమయ్యారు. టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, ఉండి ఎమ్మెల్యే రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ మంత్రి జవహర్, పీతల సుజాత ఆచంటకు చేరుకున్నారు. ఈ క్రమంలో నాయకులు, కార్యకర్తలకు టీడీపీ నేతలు దిశా నిర్దేశం చేసారు. ఆచంట నుంచే ఎన్నికల శంఖారావం చంద్రబాబు పూరిస్తారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ వెల్లడించారు. చంద్రబాబు జిల్లాల వారి షెడ్యూల్ ఈ విధంగా ఉంది.



## నేడు పంచాయతీరాజ్ సదస్సు

**ముఖ్య అతిథిగా రానున్న చంద్రబాబు**

**గుంటూరు,జనవరి2(శ్రీచక్ర) :**

రాష్ట్ర స్థాయి పంచాయితీరాజ్ సదస్సు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జరుగనున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ సదస్సుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ సదస్సు జరగనుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్స్ పాల్గొనాలని రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావుల పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులు, అధికారాలను దొంగిలించి రూ.3 కోట్ల 50 లక్షల గ్రామీణ ప్రజలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. అందుకే రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఐక్యమై 16 డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు వైవీబీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు.

## వెట్టిచాకిరి చేయిస్తుంది

- ఉరితాడులతో నిరసన
- రెండు దశాబ్దాలుగా వెట్టిచాకిరీకి కనీస వేతనం
- ఇవ్వని ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అనాదులు

11

## నేటినుంచి మరోమారు ప్రజల్లోకి భువనేశ్వరి

**నిజం గెలవాలి పేరుతో మూడు జిల్లాల్లో పర్యటన**

**అమరావతి, జనవరి2(శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మరోసారి ప్రజల్లోకి వెళ్లనున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి జైలులో పెట్టినప్పుడు 'నిజం గెలవాలి' పేరుతో ప్రజల్లోకి వెళ్లారు. దీంతో మంచి స్పందన లభించింది. ఇప్పుడు మరోమారు బుధవారం నుంచి మూడు రోజులపాటు భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతోనే పర్యటనలు కొనసాగనున్నాయి. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో భువనేశ్వరి పర్యటన కొనసాగనుంది. బుధవారం విజయనగరం జిల్లాలో,ఈనెల నాలుగన శ్రీకాకుళం జిల్లాలో, ఐదున విశాఖ జిల్లాలో భువనేశ్వరి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్థాపానికి గురై చనిపోయిన కుటుంబాలను పరామర్శించనున్నారు. ఇప్పటికే ఒకసారి వెళ్లి కొన్ని కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించిన విషయం తెలిసిందే. కాగా.. అక్రమంగా అరెస్ట్ అయిన చంద్రబాబు నాయుడు విడుదల కోసం సతీమణి




భువనేశ్వరి చేసిన పోరాటం అంతా ఇంతా కాదు. చంద్రబాబు అరెస్ట్ నుంచి రాజమండ్రిలోనే ఉంటూ ప్రజలతో మమేకమ య్యారు. చంద్రబాబు విడుదల కోసం చేపట్టిన కార్యక్రమాల్లో భువనేశ్వరి చురుగ్గా పాల్గొన్నారు. ప్రజల్లోనే ఉంటూ.. వారి సాదకబాధలను కూడా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా చంద్రబాబు అరెస్ట్ సందర్భంగా మనస్థాపంతో చనిపోయిన వారి కుటుంబాలను కూడా భువనేశ్వరి పరామర్శించారు.

## సిఎం రేవంత్‌తో నీతి ఆయోగ్ ఛైర్మన్ భేటీ

**నిధుల విడుదల అభివృద్ధికి సహకరించాలన్న సిఎం రేవంత్**

**హైదరాబాద్, జనవరి2(శ్రీచక్ర) :**

సచివాలయంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ బేరి బృందం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కలతో సమావేశమయ్యారు. రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి అంశాలు, విధాన కార్యక్రమాలు, సహకారంపై చర్చించారు. సమర్థవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కో-ఆపరేటివ్ ఫెడరలిజం ప్రాముఖ్యతను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కరించడానికి కలిసి పనిచేయడానికి అంగీకరించాయి. రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతలను, రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగా సహకారమందిస్తామన్నారు. కేంద్రం నుంచి అందవలసిన న్యాయమైన కేటాయింపులు, ÷విధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికిచ్చే నిధులు, వనరుల మంజూరు గురించి చర్చించారు. ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ దృష్టికి తీసుకొచ్చిన అంశాల్లో 16వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలన్నారు. ఆరోగ్యం, విద్యలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయింపు పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల నిధుల విడుదల గురించి చర్చించారు. వినూత్న పాలనా పద్ధతులు, విజయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకోవాలని అంగీకారం తెలిపారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతులను అవలంబించాలని నీతి ఆయోగ్ సూచించడం జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి, రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్ కోర్సులను అభ్యసిస్తున్న యువతలో నైపుణ్యాలను పెంపొందించాలని నిర్ణయించారు. సోలార్ ఎనర్జీని వినియోగించుకోవడంపై సమావేశంలో చర్చించి రాష్ట్రానికి సహకరించాలని కోరింది. చర్చల్లో భాగంగా రాష్ట్ర సామర్ధ్యాలను పటిష్టం చేయడానికిగాను స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్.ఐ.టి) ను రాష్ట్రలో ఏర్పాటుపై దృష్టి సారించారు. అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలతో మోడల్ ద్వారా సబర్మతి రివర్ ఫ్రంట్ మరియు నమామి గంగే వంటి ప్రోజెక్టుల మాదిరిగానే మూసి రివర్ ఫ్రంట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి కోసం సాంకేతిక సహకారం అందించాలని కోరారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ ఏర్పాటు కోసం సహకరించాలని కోరారు. ల్గ÷దరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేందప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని భాగస్వామ్యంతో కలసి పనిచేయాలని నిర్ణయం. నీతి ఆయోగ్ పాలక మండలిలో రాష్ట్ర భాగస్వామ్యం కావాలని నీతి ఆయోగ్ కోరింది. నిర్మాణాత్మక మద్దతు మరియు సహకారం నీతి ఆయోగ్ కు అందిస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సమావేశములో నీతిఆయోగ్ నుండి వైస్ చైర్మన్ సుమన్ కుమార్, మెంబెర్ విజయ కుమార్, డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్, డైరెక్టర్ అభినేష్ డాష్, ముత్తు కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన అర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడుతున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయార య్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతాలోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశు భ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ముగురునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మన దేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్ర మణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పం చ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు.

# రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన జగన్

**అభివృద్ధి పేరుతో విద్వంసం చేశారు**

**ఐదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు**

**జగన్ పాలనపై మాజీమంత్రి అయ్యన్న విమర్శలు**

**విశాఖపట్టణం, జనవరి2(శ్రీచక్ర) :**

జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అందుకే 14 నెలలు జగన్‌ని జైల్లో పెట్టారన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే సాగిందన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడి ఎపిని ముందుకు తీసుకుని పోతే..దానిని ఇప్పుడు జగన్ తన ఐదేళ్ల పాలనలో పూర్తిగా నష్టపరిచారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర ఏళ్లలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. ఎన్నో అడుగులు పడ్డ ఎపిని జగన్ 20 ఏళ్ల వెనక్కి తీసుకుని వెళ్లారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా జగన్ అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కేవలం కొన్ని మాత్రమే నెరవేర్చారు. అంటే.. 15 శాతం అమలు చేసి 85 శాతం ఫెయిల్ అయ్యారు. కానీ 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ ప్రతి సభలోనూ సీఎం జగన్ అబద్దాలు చెబుతున్నారని అంటూ మాజీ మంత్రి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. రాజధానిని విధ్వంసం చేశారని విమర్శించారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారని ధ్వజమెత్తారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణకన్నా అదనంగా రూ.1000 పెంచతానన్న హామీపై జగన్ మడమతిప్పారన్నారు. మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా.. మద్యంపై ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి గండికొట్టి రూ.64 వేల కోట్ల భారాన్ని రాష్ట్రప్రజలపై మోపారన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్యనిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వంటి అనేక హామీలపై జగన్ మాట తప్పారన్నారు. అయినా, తాను 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ అబద్దాలు చెప్పడం ఆయనకే చెల్లిందని అయ్యన్నపాత్రుడు విమర్శించారు. 'చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టేలా చేశాయి. జగన్ సంక్షేమ పథకాలు పేదలను నిరుపేదలుగా చేసి ఓటు యంత్రాలుగా మార్చి ఆయనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాయని విమర్శించారు.

# పురాతన మండపాలకు జీర్ణోద్ధరణ

**అలిపిరి మండపం కోసం ఆర్కియాలజీకి రాసాం**

**మార్పులు చేస్తే తప్పేమిటన్న ఇవో ధర్మారెడ్డి**

**తిరుమల,జనవరి2(శ్రీచక్ర) :**

పురాతన మండపాలు శిథిలావస్థకు చేరుకుంటే మరమ్మతులు చెయొచ్చని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కూలిపోయే పరిస్థితి ఉంటే జీర్ణోద్ధరణ చెయ్యడంతో పాటు భక్తులకు అనువుగా మార్పులు చేయొచ్చన్నారు. దేశంలో చాలా ఆలయాల నిర్మాణాలు టీటీడీలో వేద విద్య అభ్యసించిన విద్యార్థుల సూచన మేరకు నిర్మిస్తున్నారని తెలిపారు. అలాంటిది టీటీడీలో పురాతన మండపాల శిథిలావస్థకు చేరుకుంటే మరమ్మతులు చెయ్యకూడదా అని ప్రశ్నించారు. అలిపిరి పాదాల మండపం వద్ద శిథిలావస్థకు చేరుకున్న మండపం పునర్నిర్మాణం కోసం ఆర్కియాలజీ అఫ్ ఇండియాకు ఇప్పటికే పలుమార్లు లేఖలు రాశామన్నారు. కడప జిల్లా సోమనాథ స్వామి ఆలయంలో గోడ కూలితే మరమ్మత్తుల కోసం ఆర్కాలజీ అఫ్ ఇండియాకు లేఖ రాసినప్పటికీ స్పందన లేదన్నారు. కొందరు రాజకీయ దురుద్దేశంతో గందరగోళం సృష్టించడం వల్ల అలిపిరి వద్ద మండపం పునర్నిర్మాణం ఆగిందని టీటీడీ ఈవో వెల్లడించారు. శేషాచల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల ద్వారా జంతు కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రూ.3.5 కోట్లతో ఆధునాతన కెమెరాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కెమెరాల ఏర్పాటుతో జంతు కదలికలను వెంటనే గుర్తించవచ్చని టీటీడీ ఈవో ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కుని డిసెంబర్ 23 నుంచి పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలను టీటీడీ తెరిచే ఉంచింది. వైకుంఠ ద్వారం గుండా గత పది రోజులుగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పదిరోజుల్లో వైకుంఠ ద్వారాల గుండా స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య, హుండీ ఆదాయ వివరాలను టీటీడీ ఈవో ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచిన 10 రోజుల్లో దాదాపు 6లక్షల 47వేల 452 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని ఈవో తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా 40వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారన్నారు. అలాగే శ్రీవారి హుండీ ద్వారా రూ.40.10 కోట్లు ఆదాయం లభించిందని చెప్పారు. 17.81 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని.. 35.60 లక్షల లడ్డులను భక్తులకు విక్రయించినట్లు తెలిపారు. 2లక్షల 13వేల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు.

# విజయ్‌కాంత్ నిజంగానే కెప్టెన్

**నివాళి అర్పించిన ప్రధాని మోడీ**

**తిరుచిరాపల్లి, జనవరి2(శ్రీచక్ర) :**

ప్రముఖ తమిళ నటుడు, దేశీయ ముర్పొక్కు ద్రావిడ కళగం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత విజయకాంత్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా నివాళులర్పించారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన 'కెప్టెన్' అనిపించుకున్నారని ప్రశంసించారు. తమిళనాడు లో రెండు రోజుల పర్యటన కోసం వచ్చిన ప్రధాని తిరుచిరాపల్లిలోని భారతీదాసన్ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగానే దివంగత విజయకాంత్‌ను ప్రధాని గుర్తు చేసుకున్నారు. రెండు రోజుల క్రితమే విజయకాంత్‌ను మనం కోల్పోయాం. సినీ ప్రపంచంలోనే కాదు రాజకీయాల్లోనూ ఆయన కెప్టెన్. సినిమాల ద్వారా ప్రజల హృదయాలను ఆయన గెలుచుకున్నారు. రాజకీయత్తగా దేశ ప్రయోజనాలకే అన్నింటికంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఆయనకు నివాళులర్పిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని మోదీ అన్నారు. సుదీర్ఘ అస్వస్థతతో 71 ఏళ్ల విజయకాంత్ గత డిసెంబర్ 28న కన్నుమూశారు. 1991లో విడుదలైన 'కెప్టెన్ ప్రభాకరన్' చిత్రంలో ఆయన పాత్ర ప్రజాదరణ చూరగొనడంతో అప్పట్నించీ ఆయనను అభిమానులు 'కెప్టెన్' పేరుతోనే ఆప్యాయంగా పిలుచుకునే వారు. తన కెరీర్‌లో పోలీసు అధికారిగా 20కి పైగా చిత్రాల్లో ఆయన నటించారు. డీఎండీకే వ్యవస్థాపకుడిగా కూడా ఆయన రాజకీయరంగంలో తన సత్తా చాటుకున్నారు.

# ప్రజలకు చేరువగా కాంగ్రెస్ ప్రభుత్వం

**సమస్యల పరిష్కారం కోసం ప్రజాపాలన**

**ఖమ్మం పర్యటనలో మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, జనవరి2(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఉవ్వెత్తున నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదవాడిని అన్ని రంగాల్లో అదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ప్రజలు కోరుకునేదే ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తప్పించుకోకుండా ఇబ్బందులను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తేల్చిచెప్పారు. మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణం పేరుతో మట్టి దిబ్బలను తరలించి కొంత మంది కోట్ల రూపాయల సంపాందించారని ఆరోపించారు. అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఖమ్మంలో కోట్లు విలువచేసే భూమిని కబ్జా చేస్తే వారి నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తి పేదలకు దక్కుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి అప్పగించాలని లేకుంటే ప్రభుత్వం తన పని తను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# రబీకి సాగునీరు అందించాలి





**పెద్దకడబూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

పులికనుమ ప్రాజెక్టు ద్వారా ఎల్లెల్సీ పరిధిలోని ఆయకట్టు భూములకు రబీ పంటలకు సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి, బాపులదొడ్డి గ్రామాల మధ్య ఉన్న పులికనుమ ప్రాజెక్టును వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులికనుమ ప్రాజెక్టులో సాగునీరు సమృద్ధిగా ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వర్షాభావ పరిస్థితుల మూలంగా ఖరీఫ్ లో నష్టపోయిన రైతులకు పులికనుమ ద్వారా రబీలో సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెంతనే పులికనుమ ప్రాజెక్టు సాగునీటితో కళ కళలాడుతున్నా అధికారుల నిర్లక్ష్యంతో రైతన్నలు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పులికనుమ ద్వారా రబీకి సాగునీరు అందించాలనే విషయంపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని స్పష్టం చేశారు.

# మద్దతు ధరకు కందులు కొనుగోలు



జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, జనవరి 2 (శ్రీచక్ర) :**

కర్నూలు జిల్లాలో మార్క్ఫెడ్ సంస్థ ద్వారా రైతుల నుండి మద్దతు ధరకు కందులు కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా లోని కందుల కొనుగోలు పై జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి లతో కలిసి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్క్ఫెడ్ సంస్థ ద్వారా జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతుల నుండి కందులను మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు అనగా ఏ రోజు కొనుగోలు రేటు ఆరోజు రైతు భరోసా కేంద్రాల ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన కంది పంటను ప్రభుత్వం వారికి అమ్మదలచినచో సదరు రైతు భరోసా కేంద్రమును సంప్రదించి పంట అమ్మకానికి సంబంధించి రైతులు నమోదు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మార్క్ఫెడ్ సంస్థ ద్వారా రైతులకు అదనపు ప్రయోజనాలు అనగా గోని సంచులు, కళ్ళంలో సంచులను నింపి మరియు లోడింగ్ చేయడానికి అవసరమైన కూలీ చార్జీలు మరియు రవాణా చార్జీలను కూడా ప్రభుత్వమే భరించి రైతుల నుండి కొనుగోలు చేయబడుననే విషయాన్ని కూడా వారికి చెప్పాలన్నారు. అదేవిధంగా రైతులు తాము పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం వారికి అమ్మి మద్దతు ధరను పొందవలసినదిగా జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతులు నష్టపోకుండ మార్కెట్ రేటు తోనే కందులు కొనుగోలు చేసేలా చూడాలని జాయింట్ కలెక్టర్ గారిని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి ఎల్ వరలక్ష్మి, సివిల్ సప్లై డి ఎం షర్మిల, మార్క్ఫెడ్ డి ఎం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు ఒంటికాళిపై ఆందోళన




**పెద్దకడబూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

వేతనాలు పెంచాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదోని ప్రధాన రహదారిలో సీఐటీయు ఆధ్వర్యం లో ఒంటి కాలిపై ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, అంగన్వాడీ సంఘం నాయకురాళ్లు జయమ్మ, సుకన్య మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ కేవలం 1000 వేతనం మాత్రమే పెంచారని గుర్తు చేశారు. అంగన్వాడీలు వేతనాలు పెంచాలని 21 రోజులుగా రోడ్డెక్కి వివిధ రీతులలో ఆందోళనలు చేస్తున్నా వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శిం చారు. అంగన్వాడీల ఆందోళనపై స్పందించకపోగా అణచి వేసే ధోరణి లో హెచ్చరించకలు జారీ చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శ నమని తెలిపారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# మంచి చేసే మాకు ప్రజలు మద్దతివ్వాలి

### ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ధర్మపేట నుంచి టీడీపీలో చేరిన యువకులు

### కర్నూలు టీడీపీ ఇన్చార్జ్ టి.జి భరత్



**కర్నూలు, జనవరి 2(శ్రీచక్ర) :**

కర్నూలు నగరం అభివృద్ధి చెందాలన్నా, ప్రజల ఇబ్బందులు తీరాలన్నా వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని 10వ వార్డుకు చెందిన రాంబో ( ఇమ్రాన్) బృందం టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, ఖలీమ్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం 47వ వార్డుకు చెందిన యువకులు సురేష్, జనార్ధన్, పోతురాజు బాబు టీంలు ఎస్సీ సెల్ నాయకులు శివన్న, ఏసు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ యువకులకు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ధరలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయన్నారు. ఇక కర్నూల్లో మాటలు చెప్పే వాళ్లను కాకుండా మంచి చేసే తనను ఎన్నుకోవాలని కోరారు. రాజకీయాల్లో ప్రజా సేవ కోసమే తాము ఉన్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. పార్టీలో చేరిన యువకులు ఈ విషయాలన్నింటిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో 10వ వార్డుకు చెందిన ఇంజార్, జాకీర్, షెక్షా, జుబేర్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మణి ప్రకాష్, కర్ణ, దినేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి



సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా.శంకర్ శర్మ

**కర్నూలు, జనవరి 2 (శ్రీచక్ర) :**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం అభినందనీయమని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. మంగళవారం నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్ లో కల్లూరు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే బాషా ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మకు మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ కల్లూరు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున మొక్కలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం అభినందనీయమని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల అవి కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని మనకు ప్రాణవాయువైన ఆక్సిజన్ను అందజేస్తున్నాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. విచ్చలవిడిగా మొక్కలు నరికి వేయడం వల్ల పర్యావరణముకు నష్టం వాటిల్లి ఓజోన్ పొర దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని చెప్పారు. నాటిన మొక్కలు చెట్లుగా పెరగడం వల్ల అందమైన ప్రకృతితో పాటు మానవాళి మనుగడకు అవసరమైన ఆక్సిజన్ అందిస్తాయని చెప్పారు .నూతన సంవత్సరం సందర్భంగా వృధా ఖర్చులు మానుకొని ఇలా మొక్కలు ఇచ్చే సమాజానికి పర్యావరణ పరిరక్షణపై మంచి సందేశం ఇస్తున్నారని అభినందించారు. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలని అప్పుడే పర్యావరణ పరిరక్షణకు పాటుపడినట్లు అవుతుందన్నారు. చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరిగిపోయి పలు రకాల వ్యాధులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్కే బాషా, చాంద్ భాష, మద్దిలేటి ,భాస్కర్, ఎల్లగౌడ్, రామకృష్ణ ,సత్య ,చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డికి సన్మానం



**పెద్దకడబూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డిని మంత్రాలయం మండలం రాంపురంలో పెద్దకడబూరు మండలంలోని పీకలబెట్ట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మూలింటి మూకిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరమంతా సీతారామిరెడ్డికి శుభాలు కలగాలని, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ప్రజా సేవకు అంకితం కావాలని మూకిరెడ్డి ఆకాంక్షించారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎం.ఎల్.ఎ, ఎంఎల్సి ప్రజా ప్రతినిధులకు చిన్నచూపు

**కడప సిటీ, జనవరి 2 (శ్రీచక్ర) :**

బడుగు బలహీనా దళిత గిరిజన మైనారిటీ ఎం.ఎల్.ఎ, ఎం.ఎల్.సి మంత్రులకు వైఎస్ఆర్ ప్రభుత్వంలో విలువ ఉందా అని ముఖ్యమంత్రి, సలహా దారులకు కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిది మన్సూర్ అక్బర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నా బీసీ, నాఎస్సీ, ఎస్ టి మైనారిటీలు అంటారే తప్పా ఎంఎల్ఏ, ఎం.ఎల్.సి పేర్లు తెలియవన్నారు. ఆయా వర్గాల ఓట్ల కోసం తప్పా బడుగు బలహీన దళిత గిరిజన మైనారిటీ వారి నుండి ఎన్నికైన ప్రజా ప్రజాప్రతినిధులను స్వచ్ఛందంగా గౌరవించలేదని తెలిపారు. అదే పద్దతిలో సజ్జల రామకృష్ణా రెడ్డి, విజయ సాయి రెడ్డి, రామ చంద్ర రెడ్డి ఉన్నారని సీఎం కంటే సలహాదారులే బానిసలుగా చూస్తున్నారని స్పష్టం చేశారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
కడప

# రూ. 20 లక్షలతో కొత్తపల్లి పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృతానగర్ నందు మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పర్యటించారు అక్కడి సమస్యలను పరిరక్షించి అక్కడి ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులు పిలిపించి తక్షణమే ఆ ప్రజల యొక్క సమస్యలను తీర్చాలని ఆదేశించారు. అనంతరం 20 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు ఏ ఒక్కరికి చిన్న సమస్య రాకూడదనే దృఢ సంకల్పంతో వైసీపీ ప్రభుత్వం నడుస్తుందని అందుచేత ఎక్కడ కాని చిన్న సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన తెలిపారు రోడ్లు డ్రైనేజీలు పెన్షన్లు ఇతరత సమస్యలు ఏమైనా ఉన్న తమకు తెలియజేంచాలని మరోమారు ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనప కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, ఎంపిటీసి డిస్ శ్రీనివాసులు, వార్డు మెంబర్లు హనుమంత రెడ్డి, చికెన్ భాష, మోషే, తాటి గోపాల్ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మెరువ కిషోర్, నందం మల్లేష్, వైసీపీ నాయకులు నల్లమల్ల ఓబులేసు, జైష్ఠాధి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సాయినాథ్ శర్మ ఇంటికి పోటెత్తిన అభిమానులు



## గజమాలతో అభిమానుల కోలాహలం

**కడప, జనవరి 2 (శ్రీచక్ర) :**

నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కమలాపురం నియోజక వర్గం ప్రజా నాయకుడు నిరుపేదల సేవకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు మంగళవారం సాయంత్రం నియోజక వర్గ ప్రజలు ఆయన ఇంటికి పోటెత్తారు. నూతన సంవత్సరం రోజున సాయినాథ్ శర్మ అందుబాటు లో లేకపోవడం తో మంగళవారం సాయంత్రం ఆయన కమలాపురం వచ్చాడనే విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గం లోని ఆయన అభిమానులు విశేష సంఖ్యలో కమలాపురం సాయినాథ్ శర్మ గృహానికి విచ్చేసి ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. నియోజకవర్గం లోని ఆరు మండలాల నుంచి అభిమానులు విచ్చేసి ఆయనకు గజమాలతో సత్కరించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపి కమలాపురం నియోజక వర్గానికి రాజకీయంగా భవిష్యత్ ఆశాకిరణం సాయినాథ్ శర్మ అని వారు పేర్కొన్నారు. పేద ప్రజల సేవకుడైన సాయినాథ్ శర్మ కు ఈ 2024 వ సంవత్సరం బాగా కలిసి రావాలని ప్రజా నాయకుడి గా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు కోరారు.. ఈ సందర్భంగా తనకు శుభా కాంక్షలు తెలిపిన వారికీ సాయినాథ్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు

# అభివృద్ధిని విస్మరించిన ముఖ్యమంత్రి

## – బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

ఉచిత పథకాలు ఇస్తే సరిపోతుందా రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రికి పట్టదా అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. మంగళవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 46వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 25వవార్డు మట్టిమసీద్, శాంతకుమారి వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఖలందర్, షేక్ జాఫర్, ముస్తఫా,ఖలీమ్, షేక్ ఖాజా, అబ్దుల్ రెహమాన్, మాజీ ఎంపిటిసి శామీర్,ముల్లా రియాజుద్దీన్, గౌస్ బాషా, ఖాదర్బాషా, ఖాజా మొహిద్దిన్, జావీద్, ఖాదరవల్లి, ఖాసీం, షఫీఉల్లా, రోషన్ సాదక్,టప్పా మహబూబ్ బాషా, ముల్లంసాబ్ గారి రియాజ్, యస్ రసూల్ గౌస్, పల్లా శంకర్ నారాయణ, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, పాములేటి నరసింహులు, నారాయణ సత్యనారాయణ, జక్కా సింగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**



మైలవరం మండలంలోని బుచ్చంపల్లి గ్రామంలో అంకాలమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కన్వీనర్ రామాంజనేయ యాదవ్ . దొడియం విష్ణు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వినూత్న రీతిలో ఆకులు అలములు తింటూ నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు



**ప్రొద్దుటూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 8 వరోజు కొనసాగింది. రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని సుప్రీంకోర్టులు గాని చెబుతున్నాయని, కుటుంబాలు మూడు పూటలా తినాలంటే పౌష్టికాహారం ఉండాలంటే కనీస వేతనాలు 26 వేల రూపాయలు వుండాలని, కానీ 15,000, 12,000 ఇస్తే ఏం తిని బతకాలని కార్మికులు ప్రశ్నించారు. మంగళవారం పచ్చని ఆకులు తిని నిరసన వ్యక్తం చేస్తున్న పొద్దుటూరు యూనియన్ నాయకులు కార్మికులు 220 మంది మున్సిపల్ కార్మికుల అందరం కూడా విధులు బహిష్కరించి స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్ మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, ప్రతినెల 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని, జీవో నెంబర్ సెవెన్ ప్రకారం క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలి. ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కరోనాలో తీసుకున్న కార్మికులకు. ఆప్కాసులో కలపాలి వారికి వేతనాలు పెంచాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో తొందరగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ ధర్నాలో పట్టణ అధ్యక్షులు చంటి, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, గురమ్మ, రమాదేవి, నీతమ్మ, శాంతి, మరియమ్మ, నరసమ్మ, అన్నపూర్ణ, మోహన్, ఓబయ్య, సురేషు, జాకోబు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవహారం నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తలు



**ప్రొద్దుటూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో 22 రోజుల నుంచి ఆందోళన దానిలో భాగంగా పాత బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి రాజీవ్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వము 22 రోజుల నుంచి అంగన్వాడీల సమ్మె చేస్తుంటే దానికి పరిష్కార మార్గము చేయకుండా మొండిగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల సానుకూలంగా సమస్య పరిష్కరించాలని వారు అడుగుతున్న 26 వేల వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో రేపు మూడో తారీఖున కడప కలెక్టర్ ఆఫీసు వద్ద ఆందోళన తీవ్రంగా ఉంటుందని వెంటనే మా సమస్య పరిష్కరించాలని కోరారు ఈ రోజున నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 26,000 ఇస్తే కానీ ఆ కుటుంబం గడవదని మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము సమస్యను పరిష్కరించకుండా మొండిగా ముందుకెళితే మార్చిలో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి రాజి రాణి సువార్తమ్మ సునీత విజయ పద్మ నిర్మల సుబ్బలక్షు మ్మ మరియు అర్బన్ అంగన్వాడీలు పాల్గొన్నారు ఈ ధర్నాకు మద్దతుగా ఎంపీజే అధ్యక్షుడు హుస్సేన్ బాషా ఎంపీజే రాష్ట్ర నాయకులు సలీం భాష కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి వెంకట సుబ్బారావు, సిఐటియు నాయకులు పి శేఖర్ రాఘవ చంటి రవి అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

**కడప, జనవరి 2 (శ్రీచక్ర) :**

అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని అంగన్వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ హెచ్చరించారు. అర్బన్‌లో 22వ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం 22 రోజులుగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్చిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించాం అయినా సమ్మె చేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.22 రోజులుగా కుటుంబాలకు దూరమై రోడ్ల మీదకు వచ్చారని పండుగలు, పబ్బాలు కూడా పస్తులతో గడిచి పోతున్నాయని, సంతోషాలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.అయినా ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెనుకడుగు వేసేది లేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకొని హక్కులు సాధించుకుంటామని అంగన్వాడీల సత్తా చాటుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు దీప వసుంధర వినీల రమా పోలమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పవన్‌కళ్యాణ్‌ను ప్రశ్నిస్తున్న సొంత సామాజిక వర్గం, యువత

**మోసగాడు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికే పవన్ పార్టీ పెట్టారా**

**జన సైనికుల్లో ఆత్మాభిమానం దెబ్బతింది**

**టిడిపి పోటీ చేసే చోట జనసైనికులు టిడిపికి ఓటు వెయ్యరు**

**ప్రభుత్వ విప్ గ్రంధి ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన జనసేన సైనికులు**

**భీమవరం, జనవరి 2 (శ్రీచక్ర) :**

రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఎన్నికై ప్రజలకు సేవలు అందిస్తారని భావించి కొంతమంది యువత జనసేనలో చేరిందని, అయితే నేడు ముఖ్యమంత్రి పదవి కాదు కదా, డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి కూడా పవన్ కళ్యాణ్ కు వచ్చే అవకాశం లేదని లోకేష్ మాటలు చూస్తే స్పష్టమవుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంకు చెందిన జనసేన సైనికులు ఆయన ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో వైసీపీలో చేరారు. వారికి స్వాగతం పలికి వారి మెడలో వైసీపీ కండువా వేసిన గ్రంధి శ్రీనివాస్ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల నారా లోకేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి ఇవ్వడానికి పొలిటిబ్యూరో, చంద్రబాబు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించడంపై పవన్ కళ్యాణ్ కు, పౌరుషం ఆత్మా అభిమానం లేదా అని సొంత సామాజిక వర్గం, యువత లోనే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. చంద్రబాబు రాజకీయంగా మోసగాడు అని, 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన ఎన్నో వెన్నుపోటు రాజకీయాలు చేశారని, ప్రజలకు హామీలను ఇచ్చి వాటిని త్రుంగలోకి తొక్కారని, అటువంటి చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకుని మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని భావిస్తున్న పవన్ కళ్యాణ్ తీరుపై జన సైనికులు మండిపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును అధికారంలోకి తీసుకురావడానికే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టారా అని జన సైనికులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. అలా ప్రశ్నిస్తున్న జన సైనికులను వైసిపి కోవర్టుల్లా పరిగణిస్తూ వైసీపీలోకి పోండి అని పవన్ కళ్యాణ్ మాట్లాడడం చూస్తుంటే జన సైనికులు కంటే చంద్రబాబే ఆయనకు ముఖ్యంగా కనిపిస్తుందని అన్నారు. చంద్రబాబు చేసిన మోసాలపై 2019లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చి 23 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు కూరుకున్నారని, ఆయన చేసిన అవినీతి, అక్రమాలకు సంబంధించి చట్టపరంగా ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపితే పవన్ కళ్యాణ్ రోడ్డు మీద పడుకుని చంద్రబాబు కోసం నిరసన వ్యక్తం చేయడాన్ని జనసైనికులు నేటికీ కూడా జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అంతేకాకుండా చంద్రబాబును జైలుకు వెళ్లి పరామర్శించి వచ్చిన తర్వాత చంద్రబాబుతో పొత్తు పెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ చెప్పడాన్ని ఒక సిగ్గుచేటుగా జన సైనికులు భావించారని అన్నారు. చంద్రబాబు ప్రజలకు చేసిన ద్రోహం పై ఆ పార్టీని ప్రజలు త్రుంగలోకి తొక్కారని, ఈ సమయంలో పవన్ కళ్యాణ్ రాజకీయంగా సరైన నిర్ణయం తీసుకుని ఉంటే ప్రజలు ప్రక్కన పెట్టిన తెలుగుదేశం పార్టీ బ్రతికేది కాదని, రాష్ట్రంలో వైసీపీ, జనసేన రెండు పార్టీలు మాత్రమే ఉండేవని ఆయన అన్నారు. 2019 ఎన్నికల అనంతరం ఏదో ఒక రోజు జనసేన అధికారంలోకి వస్తుందని కచ్చితంగా ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ అవుతారని జన సైనికులు భావించారని, కానీ నేడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే తన లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పనిచేయడంతో జనసైనికుల మనోభావాలు, ఆత్మాభిమానం దెబ్బతిందని అన్నారు. ఇచ్చిన మాటను గౌరవించి నెరవేర్చే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల జనసైనికులు ఆకర్షితులై ప్రజాసేవ చేయడానికి వారు వైసిపిలో చేరుతున్నారని, వారికి అన్ని విధాలుగా పూర్తిగా అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

**టిడిపి పోటీ చేసిన చోట జనసైనికులు టిడిపికి ఓటు వెయ్యరు..**

టిడిపి, జనసేన పొత్తులో భాగంగా టిడిపి అభ్యర్థులు పోటీ చేసే నియోజకవర్గాలలో ఆత్మాభిమానం గల జన సైనికులు టిడిపి పార్టీకి కచ్చితంగా ఓటు వెయ్యరని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అంతేకాకుండా టిడిపి కంటే జనసేన పార్టీకే రెండు మూడు సీట్లు అదనంగా వస్తాయని కూడా ఆయన జ్యోసం చెప్పారు. జన సైనికులు ప్రజా సేవ చేయాలనుకుంటే తమ వైసిపిలోకి చేరాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారు పిప్పళ్ళ తేజ, అందే అమరేంద్ర, అలుగు సుధీర్, యాళ్ల జోష్ బాబు, ముత్యాల వంశీ నాయుడు, అందే వీరేంద్ర, చెలంకూరి సుమానత్, తోట పవన్ కుమార్, చిల్లా నాని, పుట్ట దీపక్, మాంద్రు ఆకాష్, కాటిక అక్షయ్, నడికుదుటి కృష్ణ, మోటుపల్లి చందు, గొర్ల ప్రవీణ్, జంపన సాయి వర్మ, మురాల శెట్టి నాని బాబు, చందన సాయి కృష్ణ, పొట్టనూరి ప్రసాద్, విప్పర్తి సజీవ్, మేర్పు అర్జున్, తిరుమాని నటరాజ్ తదితరులు ఉన్నారు.





## ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27/ యాక్ట్ ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు

- భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట రమణారావు




**భీమవరం, జనవరి 2 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం నల్ల చట్టం ప్రవేశపెట్టిన 27 యాక్ట్ ప్రజల ఆస్తులు కు రక్షణ లేకుండా పోతుందని న్యాయ విజ్ఞానం లేని ఎమ్మార్వోలు ఆర్డీవోలు కు అప్ప చెప్పడం దారుణమని ఈ విషయాల్లో వారికి ఏ పరిజ్ఞానం లేదని లింక్ డాక్యుమెంట్లు హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు చదివి ఆస్తులు ఎవరికి చెందుతాయో నిర్ణయించే అధికారం కేవలం న్యాయస్థానాలకి ఉందని న్యాయస్థానాలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉంటాయని రాజకీయ ఒత్తుళ్లకు కోర్టు లొంగదని కోర్టులన్నీ కూడా ఓపెన్ గా ఉంటాయని ప్రజలు ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయాలకు వెళితే వారు సమయం ఇచ్చేవరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్ళ వెంకటరమణారావు అన్నారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద గల కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో మహిళా న్యాయవాదులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నంబూరి సత్య విజ్ఞాన దేవి ,బొక్క స్వాతి, సూరి శెట్టి కల్పన, సామినేని శిరీష లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27/ యాక్ట్ ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చెయ్యాలి అని ఈ జీవో ద్వారా ఎంతోమంది ప్రజలు భారీగా నష్టపోయే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన చేయవలసిన బాధ్యత మాపై ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వనపర్తి అంజిబాబు ఈరోజు న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు ల్లో ఆయన సంఘీభావం తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టి ఈ జీవో ను రద్దు చేసేంతవరకు పోరాటం ఆపబోమని వీరికి పూర్తిస్థాయి మద్దతు పలుకుతున్నానని తెలిపారు. ప్రముఖ న్యాయవాది బేతపూడి లోకేష్ మాట్లాడుతూ పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జీవోను రద్దు చేయమని నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరెట్టినట్లుగా వ్యవహరించడం బాధాకరమని ఈ జీవో రద్దు చేయాలంటే ప్రజా స్పందనతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బంటుమిల్లి కృష్ణ, కన్వీనర్ నీలాతి రమేష్ కార్యదర్శి రాపాక రమేష్, సీనియర్ న్యాయవాదులు, మొగంటి శివకృష్ణ, కెవి రమేష్, మేక శివ గీతాంజలి వీరవల్లి, చింక కావ్య,పమ్మి రాధ కిరణ్మయి, తోట భాగ్య వెంకటశ్రీలక్ష్మి, గంగిరెడ్డి ఉమారాణి, మీసాల లక్ష్మీప్రసన్నకుమారి, మేడవరపు కృష్ణ చైతన్య, గాదిరాజు గాయత్రి తదితరులు పాల్గొన్నారు

## కౌలురైతుల కోసం నిరంతరం పనిచేస్తున్న కౌలురైతులసంఘం

**– జిల్లా క్యాలెండర్ అవిష్కరించిన జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు**



**భీమవరం, జనవరి 2 (శ్రీచక్ర) :**

జిల్లాలో కౌలురైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం అని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు అభినందించారు. కౌలురైతుల సంఘం జిల్లా న్యూఇయర్ క్యాలెండర్ ను ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కౌలురైతులను ఆదుకోవాలని, గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు వంటి ఇతర సమస్యలపై సంఘం చేస్తున్న కృష్ణని ఆయన అభినందించారు. కౌలురైతుల కోసం మరింత కృషి చేయాలన్నారు. క్యాలెండర్ అవిష్కరణలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రామాంజనేయులు, కె.సుబ్బరాజు,నాయకులు బి.శ్రీనివాసరావు, సిహెచ్. వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 10వ తరగతి యూటీఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ ఉచిత పంపిణీ

**విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి : దాత, నేత పట్టాభి రామయ్య**

**భీమవరం(కాళ్ళ), జనవరి 2 (శ్రీచక్ర) :**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు అవగాహన పెంచుకుని ఉన్నతంగా మార్కులు తెచ్చుకోవడానికి కాళ్ళ మండలం లోని మాలవానితిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివుతున్న 30 మంది విద్యార్థులకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లక్ష్మీనరసింహపురం ప్రధానోపాధ్యాయులు మరియు యూటీఎఫ్ జిల్లాకోశాధికారి సి.హెచ్.పట్టాభిరామయ్య మోడల్ టెస్ట్ పేపర్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, పరీక్షలలో విషయ నిపుణులైన ఉపాధ్యాయులచే రూపొందించ బడిన ఈ టెస్ట్ పేపర్లు చదవడం ద్వారా విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించాలని తన ఆకాంక్ష ను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణరాజు, సి.హెచ్.వెంకటరత్నం, పి.అప్పలస్వామి, టి.నాగేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వసుధ ఫౌండేషన్ క్రీడాప్రోత్సాహం

**భీమవరం, జనవరి 2 (శ్రీచక్ర) :**

జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ప్రోత్సాహంగా సహాయంగా పదివేల రూపాయలు (10,000 చెక్)ను వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణం రాజు, మల్లకంబ్ టీమ్ కోచ్ పీఈటి గొట్టుముక్కల చంద్రశేఖర్ శేఖర్ రాజుకు మంగళవారం సిహెచ్ విఆర్ఎమ్ స్కూల్లో అంద చేసారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఉజ్జయినీ (మధ్యప్రదేశ్) లో ఈ నెల 7 వ తేదీ నుండి 12వ రకు మల్లకంబ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన భీమవరం డి ఎన్ ఆర్ కాలేజ్ అసోసియేషన్ లోని చింతలపాటి బాపిరాజు స్మారక ఉన్నత పాఠశాల , డిఎన్ఆర్ జూనియర్ కళాశాల నుండి మొత్తం 14 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు . ఈ కార్యక్రమంలో బి . శ్రీనివాసరావు, మానవత అధ్యక్షులు బి.వెంకటపతిరాజు, వసుధ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ తడ మండల ఉపాధ్యక్షులుగా కామిరెడ్డి నందారెడ్డి

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కామిరెడ్డి



**తడ, జనవరి 2 (శ్రీచక్ర ప్రతినిధి) :**

వైయస్సార్సీపి ఉపాధ్యక్షులుగా మాంబట్టు పంచాయతీ ఎన్ ఎమ్ కండ్రిగ గ్రామానికి చెందిన కామిరెడ్డి నందారెడ్డి నియమితుల య్యారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఆవి ర్భావం నుండి పార్టీ జెండా మోస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే కిలివేటి సంజీ వయ్య ప్రధాన అనుచరుడుగా పనిచేస్తూ పార్టీ పురోగతికి వారు చేసిన సేవలను గుర్తించి వైసిపి అధిష్టానం తడ మండల ఉపాధ్యక్షులుగా నియమించింది తడ మండలంలో కామిరెడ్డి కుటుంబానికి బలమైన బంధు వర్గం అనుచరులు ఉన్నారు వైసీపీ తడ మండలం ఉపాధ్యక్షులుగా కామిరెడ్డి నందారెడ్డి ఎంపిక అనుచరులు బందు వర్గం ఆనందం వ్యక్తం చేస్తోంది ఈ సందర్భంగా కామిరెడ్డి నందారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య కి సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తడ మండల వైసిపి అధ్యక్షులు కెలివి ఆర్ముగంతో కలిసి మండలంలో వైసిపి పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో అంకిత భావంతో కృషిచేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానని కామిరెడ్డి తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో జగన్‌కు అండగా నిలుద్దాం

## వైయస్సార్సీపి సీనియర్ నేత వాకాటి బాబురెడ్డి



**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 2 (శ్రీచక్ర) :**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ అండగా నిలిచి మన పేదల సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిం చుకోవాలని వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు వాకాటి బాబు రెడ్డి మం డల ప్రజలకు పిలుపునిచ్చారు. వైసిపి రాష్ట్ర అధిష్టానం సూళ్లూరుపేట రూరల్ వైసిపి జనరల్ సెక్రెటరీగా సూళ్లూరుపేట మండలం గోపాల్ రెడ్డి పాళెం గ్రామానికి చెందిన వాకాటి బాబు రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కాంగ్రెస్ హయాంలో బద్దేపూడి వేణుగోపాల్ రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా సన్నిహితుడుగా బాబు రెడ్డి పని చేశారు అనంతరం మారుతున్న రాజకీయ సమీకరణాలు అనుగుణంగా హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు వైసిపి పార్టీలో చేరారు వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఎలాంటి పదవులు ఆశించకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రధాన అనుచరుడుగా పార్టీలో ప్రత్యేక స్థానం సంపాదించారు కెసిఎన్ గుంట రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గా పనిచేస్తున్నారు వైసిపి పార్టీకి వారు చేసిన సేవలను గుర్తించి సూళ్లూరుపేట రూరల్ వైసిపి జనరల్ సెక్రెటరీగా బాబు రెడ్డిని నియమించింది ఈ సందర్భంగా బాబు రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే సంజీవయ్యకు సూళ్లూరుపేట రూరల్ పార్టీ అధ్యక్షులు అల్లూరు అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసిపి పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

# 9న చంద్రబాబు రాక

**వెంకటగిరి, జనవరి 2 (శ్రీచక్ర) :**



వెంకటగిరికి మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీ లించిన వెంకటగిరి నియోజ కవర్గం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఈ నేపథ్యంలో జనవరి 9వ తేదీ వెంకటగిరిలో ప్రకటించిన తో పాటు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసే స్థలాలను పరిశీలించి హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన కురుగొండ్ల రామకృష్ణ మాజీ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ సీసీ నాయుడు, అవ్వరు సత్యనారాయణ, చలపతి తాండవ చంద్రారెడ్డి, నరసింహులు, మరియు తెలుగు తమ్ముళ్లు ఉన్నారు.

# చిత్రలేఖనంలో వరగలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**గూడూరు రూరల్, జనవరి 2 (శ్రీచక్ర) :**

బంగారు పథకాలు, 90 ప్రశంసాపత్రాలు సాధించిన వరగలి విద్యార్థులు నెల్లూరుకు చెందిన అమీర్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచిన వరగలి పాఠశాల విద్యార్థులు 10 బంగారు పథకాలు, 90 ప్రశంసాపత్రాలు సాధించడం..చిల్లకూరు మండలంలోనే ప్రప్రథమం నెల్లూరు టౌన్ హాల్ లో అతిధులు చేతుల మీదుగా విజేతలకు పథకాలు, ప్రశంసాపత్రాల అందజేసిన అమీర్ ఆర్ట్ అకాడమీ వరగలి హెచ్ఎం మరుద్వతి డ్రాయింగ్ మాస్టారు అనీల్ ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్న 100 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి 10 బంగారు పథకాలు సొంతం చేసుకొన్న వరగలి పాఠశాల విద్యార్థులు 10 మంది విద్యార్థులకు బంగారు పథకాలు, 90 మందికి ప్రశంసా పత్రాలను అందజేసిన విశిష్ట అతిధులు సభా వేదికపై ప్రధానోపాధ్యాయురాలు, డ్రాయింగ్ మాస్టర్ లకు మెమంటోలు ఇచ్చి, శాలువా కప్పి ఘనంగా సన్మానించిన అతిధులు 10 మందికి బంగారు పథకాలు రావడం చిల్లకూరు మండల చరిత్రలోనే ప్రథమం హెచ్ఎం మరుద్వతి చిత్రలేఖనంతో పాటు చదువులో కూడా రాణించి బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవాలి : హెచ్ఎం మరుద్వతి సూచన చిత్రలేఖనం పట్ల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న డ్రాయింగ్ మాస్టర్ పనితీరును కొనియాడుతున్న విద్యార్థుల తల్లితండ్రులు నెల్లూరు జిల్లాలో అమీర్ ఆర్ట్ అకాడమీవారు విద్యార్థులు-సృజనాత్మకత' అంశంపై జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 8వ జాతీయ చిత్రలేఖన పోటీలలో తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం వరగలి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు సత్తా చాటారు. వరగలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. మరుద్వతి, చిత్రలేఖన ఉపాధ్యాయులు (డ్రాయించ్ మాస్టారు) మీజూరు అనీల్ ఆధ్వర్యములో 10 మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు పథకాలు సాధించారు. నూతన సంవత్సరం సందర్భంగా నెల్లూరులోని టౌన్ హాల్ లో చిత్రలేఖన పోటీల విజేతలుగా నిలిచిన వరగలి పాఠశాల విద్యార్థులను విశిష్ట అతిథులు అభినంధించి బంగారు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు 10 మంది విద్యార్థులతోపాటు పాల్గొన్న మిగిలిన విద్యార్థులకు ఉత్తమ ప్రశంసాపత్రాలు పొందారు. సత్తా చాటిన విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయురాలు జి. మరుద్వతి, చిత్రలేఖన ఉపాధ్యాయులు (డ్రాయింగ్ మాస్టారు) మీజూరు అనీల్ లను అతిధులు ప్రత్యేకంగా అభినందించారు. నిర్వాహకులు సభావేదికపై కార్యక్రమ ఉద్దేశించి వివరించి, వరగలి ఉన్నత పాఠశాల హెచ్ఎం జి. మరుద్వతి, డ్రాయించ్ మాస్టారు మీజూరు అనీల్ లకు మెమెంటోలు అందజేసి, దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి. మరుద్వతి మాట్లాడుతూ.. నెల్లూరు పట్టణానికి చెందిన అమీర్ ఆర్ట్ అకాడమీవారు విద్యార్థుల్లో దాగి ఉన్న చిత్రకళను మెరుగుపరిచేందుకు యేటా జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. తమ పాఠశాల డ్రాయింగ్ మాస్టారు మీజూరు అనీల్ ప్రోత్సాహంతో ఈ పోటీలలో 100 మంది నుండి పాల్గొన్నారన్నారు. వీరిలో ఏకంగా 10 మంది విద్యార్థులకు బంగారు పథకాలు లభించడం తమ పాఠశాలకు గర్వకారణంగా భావిస్తున్నామని చిల్లకూరు మండలంలో పదిమంది విద్యార్థులకు బంగారు పథకాలు రావడం ఇదే ప్రథమంగా అభిప్రాయపడ్డారు. చిత్రలేఖనంతో పాటు




జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో 10 బంగారు పథకాలు సాధించిన వరగలి విద్యార్థులు



చదువులో కూడా రాణించి బంగారు భవిష్యత్తు సొంతం చేసుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. జాతీయ స్థాయి పోటీలలో తమ పిల్లలు ప్రతిభ చాటి బంగారు పథకాలు, ఉత్తమ ప్రశంసా పత్రాలు పొందడం పట్ల పట్ల వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. మరుద్వతి, డ్రాయింగ్ మాస్టారు అనిల్ పనితీరును వారు కొనియాడుతున్నారు. చిత్రలేఖనం పోటీలలో వరగలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బంగారు పథకాలు సాధించడం పట్ల చిల్లకూరు మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. బంగారు పథకాలు అందుకున్న విద్యార్థులు వీరే : చిల్లకూరు మండలం వరగలి పాఠశాలకు చెందిన ఎస్.వర్షిత (4తరగతి), జీ.మానస్ (5తరగతి), బీ.మహేంద్ర (6తరగతి), కే.నందిని, డీ.లక్ష్మీ, ఏ.హరిత (7 వ తరగతి), ఏ.సుస్మిత, బీ.దీక్షిత (8 వ తరగతి), బీ.పోలిరెడ్డి (9 వ తరగతి), పీ.రాంచరణ్ (10 వ తరగతి)లు జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరచి బంగారు పథకాలు సాధించారు.

# హామీలు అమలు చేసిన సీఎం జగన్

**వెంకటగిరి, జనవరి 2 (శ్రీచక్ర) :**

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ సచివాలయం సుదర్శన్ నగర్ నందు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకంలో భాగమైన వైఎస్ఆర్ పెన్షన్ కనుక పథకం కింద అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకి గత ప్రభుత్వాలు కంటే జగనన్న ప్రభుత్వంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు 3000 రూపాయలు పెంచడం జరిగింది. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డ్ కౌన్సిలర్ ఆరి శంకరయ్య 8వ సచివాలయం సుదర్శన్ నగర్ నందు లబ్ధిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ శంకరయ్య మాట్లాడుతూ వెంకటగిరి అభివృద్ధి చేయాలంటే నేదురుమల్లి కుటుంబానికి దక్కుతుందని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని. వెంకటగిరి అభివృద్ధి చెందిన తోడ్పడాలని వెంకటగిరి పుర ప్రజలని కోరుతున్నాను. నేదురుమల్లి కుటుంబం అంటేనే అభివృద్ధి. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ నెల్లూరు జిల్లా గ్రంధాలయం చైర్మన్ దొంతు శారద మాట్లాడుతూ రాష్ట్రమంతటా పాదయాత్ర చేపట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా నేడు అవ్వ తాతలుకు 3000 రూపాయలు పెన్షన్ ని నూతన సంవత్సర సందర్భంగా వృద్ధులకు అందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అదేవిధంగా రాబోయే ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. వెంకటగిరి నియోజక వర్గంలో గతంలో నేదురుమల్లి జనార్ధనరెడ్డి రాజలక్ష్మమ్మ అభివృద్ధి కార్య క్రమాలు చేసిన ఘనత నేదురుమల్లి కుటుంబానికి దక్కుతుందని అన్నారు. రానున్న ఎన్నికలలో వెంకటగిరి నియోజవర్గం ఎమ్మెల్యేగా నేదరమల్లి రామ్ కుమార్ రెడ్డి గెలిపించుకొని వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి చెందేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వాలంటరీలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నాయుడుపేట ప్రతినిధి, జనవరి 2 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు పోలీస్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశాము మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశాము తెలుగుదేశం పార్టీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నివాసం వద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశాము మాజీ ఏఎంసి చైర్మన్ శిరసునం భేటీ విజయభాస్కర్ రెడ్డి నివాసం వద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశాము ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ టిడిపి దార్ల రాజేంద్ర, మండలం ప్రధాన కార్యదర్శి చిట్టేటి చెంచయ్య, పట్టణ యువ నాయకుడు మావుడూరు అయ్యప్ప, సులూరుపేట నియోజకవర్గం, ఎస్సీ సెల్ కార్యదర్శి, యామాల మస్తాన్,పట్టణ యువ నాయకులు గుండాల నరసింహులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నా

**వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ కనుపూరు జగదీష్**

**కోట, జనవరి 2 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీ కార్యాలయంపై జరిగిన దాడి ని ఖండిస్తున్నానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ జగదీష్ మంగళవారం కోటలో విలేఖర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రి విడుదల రజిని నీ గుంటూరు వెస్ట్ నందు ఇన్చార్జిగా నియమించడంతో గుంటూరులో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని,అది చూసి ఓర్వలేక టిడిపి,జనసేన గుండాలు నూతన సంవత్సర సంబరాలు జరుపుకుంటూ 31వ తేదీన రాత్రి మంత్రి కార్యాలయం పై రాళ్ల దాడి చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఓటమీ భయంతోనే ఇవన్నీ చేశారని ఇలా దాడి చేయడం దారుణమని తీవ్రంగా ఖండిస్తున్నానీ అన్నారు. ఒక బీసీ మంత్రి కార్యాలయం పై విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దీనిని బట్టి బీసీలపై టిడిపి,జనసేన పార్టీలకు ఎంత అభిమానం ఉందో రాష్ట్రంలో ఉన్న బీసీలు అందరూ అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో నారా. లోకేష్ ఆధ్వర్యంలో మొదలుపెట్టిన జయహో బీసీ అనే కార్యక్రమం కూడా ఒక కపట నాటకమని బీసీలందరూ తెలుసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో బీసీలను తోలు తీస్తా,తోకలు కట్ చేస్తా అంటూ అవమానించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తులు ఇప్పుడు బీసీలు పై కపట ప్రేమలు చూపించడం వింతగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. టిడిపి జనసేన పార్టీలలో బీసీలకు, మహిళలకు రక్షణ లేదని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని బీసీలందరూ జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. మంత్రి విడుదల రజిని కార్యాలయం పై దాడి చేసిన వారిపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

**ఈ నెల 5 వ తేదిన చెందోడులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం**

**కోట ఎంపీడీవో భవాని వెల్లడి**

**కోట, జనవరి 2 (శ్రీచక్ర) :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రెండవ విడతగా ఐదవ తేదీ నుండి ప్రారంభిస్తామని కోట ఎంపీడీవో భవాని అన్నారు. మంగళవారం కోట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భవాని మాట్లాడుతూ మండల పరిధిలో మొదటి విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించామని, అదేవిధంగా రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ఈనెల 5వ తేదీన మొట్టమొదటగా చెందోడు పంచాయతీలో నిర్వహించబడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పకుండా పాల్గొని పంచాయితీ గ్రామస్తులకు అన్ని విధా లుగా ఉపయోగపడే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రస్తుతం వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి ఇలాంటి ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు మరింతగానో ప్రజలకు దోహదపడతాయని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. మంగళవారం నుండి ఈ కార్యక్రమాలును నిర్వహించే టైం టేబుల్ ను సిద్ధం చేస్తున్నామన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**గూడూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**



చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామంలో జై భీమ్ సేవ సమితి ఆధ్వర్యంలో గార పోలయ్య (పీటర్) దాతృత్వంతో తిక్కవారం గ్రామం నందు యేర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రెంజర్ల. రాజేష్ చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది రాజేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్ని వర్గాల వారికి రాసిన రాజ్యాంగం అందరికీ అన్ని కులాల మతాల వారికి వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు బాలకృష్ణ గాయకుడు, ఓడురు సతీష్ రెడ్డి తీక్కవరం సర్పంచ్, బొమ్మిల్ల తివిక్రమ్ తోనుకుమాల సర్పంచ్, చిట్టేటి రమేష్ భాహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, పల్లం వేణుగోపాల్, నేతాజీ హరి, ఎన్వి రమణ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ తిక్కవరం నాయకులు గార వెంకట రమనయ్యా, జగనటి మస్తనయ్, నన్నం రామయ్యా, కావాలి శివప్రసాద్, బిక్కి భాస్కర్, బీక్కి వెంకటేశ్వర్లు, గార. విక్రమ్ అశోక్ పాల్గొన్నారు.



# కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తాం

**సీఐటీయూ డిమాండ్**

**గూడూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుమేరకు తిరుపతి జిల్లా గూడూరులో మంగళవారానికి మున్సిపల్ పారిశుద్య కార్మికుల నిరవధిక సమ్మె "8వ రోజుకు" చేరుకుంది. ఈరోజు మున్సిపల్ పారిశుద్య కార్మికులందరూ సమ్మె చేస్తున్న శిబిరం వద్ద నుండి 'అర్థ నగ్న ప్రదర్శన"లతో పురవీధులలో ప్రదర్శన ద్వారా టవర్ క్లాక్ సెంటర్ కు చేరుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం మున్సిపల్ రాష్ట్ర కమిటి సభ్యులు బి. గోపీనాథ్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జోగి. శివకుమార్, గూడూరు సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి. రమణయ్య, అడ్వకేట్. అరవ పార్వతయ్య, మునిసిపల్ సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బి. రమేష్, ధారా కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్ (పి.పి) మురళి, శ్రామిక మహిళా సంఘం కార్యదర్శి ఎం. సంపూర్ణమ్మ, కమిటి సభ్యులు సుబ్బమ్మ, పెంచలమ్మ, నారాయణమ్మ, పద్మమ్మ, మనెమ్మ, మణి,శ్రీనివాసులు, నాగరాజు పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు





**గూడూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్,రానున్న ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ముందస్తు చర్యలుగా గూడూరు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం గూడూరు మండల పరిధిలోని వేములపాలెం,విందూరు, రామలింగా పురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఎస్సై మనోజ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు రానున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గొడవలు కొట్లాటలు వంటి కష్టతరమైన, సాధారణం మైన పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేవా అని పోలింగ్ కేంద్రాలకు ప్రహరీ గోడ తో పాటు ర్యాంపుల వంటివి ఉన్నాయా లేవా అని పరిశీలించడంతోపాటు ఏ పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు వంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయా అనే వాటిపై పూర్తిగా పరిశీలించడం జరిగిందని ఎస్ ఐ వివరించారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి



**గూడూరు రూరల్, జనవరి 2 (శ్రీచక్ర) :**

చిల్లకూరు మండలం చింతవరం సమీపంలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి మల్లారెడ్డి కాటలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న వీరేంద్ర కుమార్ మరియు హెల్పర్ గా మనీష్ కుమార్ వీరిద్దరూ లారీ హైడ్రాలిక్ పైకి లేపి గ్రీసు ఎక్కించేందుకు ప్రయత్నిస్తుండగా పైన విద్యుత్ వైర్ తగిలి డ్రైవర్ అక్కడే మృతిచెందగా మనీష్ కుమార్ కొన ఊపిరితో ఉండగా గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువచ్చే మార్గం మధ్యలో చనిపోవడం జరిగింది మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అవ్వడంతో వారిద్దరిని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడంతో చికిత్స పొందుతూ ఉన్నారు చనిపోయిన ఇద్దరు ఒకరు జార్ఖండ్ మరొకరు హాజీరా బాద్ కి చెందిన వ్యక్తుల గా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిల్లకూరు పోలీసులు.

## గూడలి పంచాయతీలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం

**కోట, జనవరి 2 (శ్రీచక్ర) :**



కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయం 2లో పంచాయితీ సెక్రటరీ కిరణ్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా కార్య క్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం సచి వాలయం 2లో క్రీడాకారులకు వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ వాలీబాల్ క్రీడా పోటీలను స్థానిక గ్రామస్తులందరూ ఆనం దంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ,కార్తీక్ డిజిటల్ అసిస్టెంట్ మధు, క్రీడాకారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం..!

**ప్రభుత్వ వైద్యాన్ని మరింత చేరువ చేసే ప్రయత్నమే ఇది**

**బాధ్యతో పనిచేస్తే మంచి ఫలితాలొస్తాయి**

**మండల స్థాయి అధికారులు క్యాంపులను పర్యవేక్షించాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ వెల్లడి**

**చంద్రగిరి, జనవరి 2 (శ్రీచక్ర) :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అద్భుతమైనదని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. మంగళ వారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పరిధిలో జరిగే జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపును ఆకస్మికంగా పరిశీలన చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సైతం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతున్న నేపథ్యంలో క్యాంపులు నిర్వహించే తీరు, అక్కడ జరుగుతున్న వైద్య సేవలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం మెడికల్ క్యాంపుల్లో ఏడు రకాల వైద్య పరీక్షలు చేయడంతోపాటు 118 రకాల మందులను అందుబాటులో ఉంచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నందున, క్షేత్ర స్థాయిలో మందులు అన్నీ పక్కాగా ఉండేలా చూడాలని జిల్లా, మండల వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య శ్రీ పథకం, జగనన్న ఆరోగ్య సురక్షలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేలా వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేయాలని చెప్పారు. ఈ కరపత్రాల్లో ఉన్న అన్ని అంశాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. చివరగా జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు జిల్లా, మండల అధికారులు, వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# వైసీపీది సంక్షేమ పాలన









**తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**తిరుచానూరులో పండుగలా పింఛన్ల పంపిణీ : సర్పంచ్ రామచంద్ర రెడ్డి**

**రూ.3వేలతో అవ్వాతాతల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం**

**కొత్త లబ్ధిదారులకు పెన్షన్ పత్రాల అందజేత**

**తిరుచానూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

దేశంలోనే ఆదర్శ పాలన ఆంధ్రప్రదేశ్‌లో సాగుతోందని.. సీఎం జగన్ హయాంలో పేదలకు సంపూర్తిగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌ను ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తొలి విజయాన్ని చంద్రగిరి నియోజకవర్గం నుంచి కానుకగా అందజేస్తామని పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో పెరిగిన రూ.3 వేల పింఛన్ల పంపిణీ మంగళవారం పండుగలా మొదలైంది. తిరుపతి రూరల్ మండల పరిధిలోని తిరుచానూరులో, ఆర్సీ పురం ఎంపిడిఓ కార్యాలయ అవరణలో, చంద్రగిరి బాయ్స్ హైస్కూల్ అవరణలో పింఛన్ల పంపిణీ ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు. పెన్షన్ లబ్ధిదారులతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మమేకమయ్యారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. తాజాగా పెంచిన పింఛను డబ్బులు అందుకున్న అవ్వా తాతల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయలేదు.. 2019 వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటు నుంచే సంక్షేమ పథకాలు, పింఛన్ అమలు వర్తింప చేశారని తెలిపారు. ఇప్పటి వరకూ ప్రతినెలా ఇచ్చే రూ.2,750 పెన్షన్ మొత్తాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి రూ.3 వేలకు పెంపు చేస్తూ.. సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. పింఛన్ల పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా పింఛన్ల మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీ సభ్యులు ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు తెలియజేశారు. సీఎం స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు భరోసా కల్పించారని తెలిపారు. ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావించి కానుకలు అందించి సంతోషిస్తారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్, వైఎస్సార్ సమావేశ మందిరం, యోగా ధ్యాన మందిరం, వందల సంఖ్యలో సీసీ రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులతో పల్లెలు ప్రగతి పథంలో నిలిచేలా చర్యలు చేపట్టారని వెల్లడించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, యోగి మల్లవరం శివాలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ రెడ్డి,ముండ్లపూడి సర్పంచ్ సురేష్ రెడ్డి (సూరి), ఎంపిడిఓ లు, ఆయా మండలాల పరిధిలోని పంచాయతీల సర్పంచ్ లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా, ఊరూరా సమస్యలే !!









**ఈ పాలన మాకొద్దు... టీడీపీనే ముద్దు..!!**

**ఒక్క అవకాశం ఇస్తే అన్నివేళలా అండగా ఉంటా...!!**

**జనసేనతో కలిసి అధికారం చేపట్టబోతున్నాం..!!**

**చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

**తిరుపతి రూరల్, జనవరి 2 (శ్రీచక్ర) :**

చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటా, ఊరూరా సమస్యలు తిష్ట వేశాయని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇన్చార్జి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని”, “బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన అవిలాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వైసీపీ అరాచక పాలనలో ఇంటి ఇంటిలో సమస్యలు తిష్ట వేశాయని పులివర్తి నాని అన్నారు. ఎక్కడా పర్యటిస్తున్న సమస్యలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్క అవకాశం ఇస్తే పేదల కష్టాలను తీరుస్తానని, 24 గంటలు అందుబాటులో ఉంటానని పులివర్తి నాని పేర్కొన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటానని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు ప్రజలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని ఈ సారి ఇంటికి పంపించాలన్నారు. ఈ పాలనలో విసిగి పోయామని ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తున్నారని పులివర్తి నాని అన్నారు. ఒక్క అవకాశం అంటే మోసపోయి ఓట్లు వేశామని, దీంతో తీవ్రంగా నష్టపోయామని స్థానికులు తెలిపారు. అన్ని అర్హతలు ఉన్న ఫించన్లు తొలగించారని, వైసీపీ సానుభూతిపరులకే ఇంటి పట్టాలు మంజూరు చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు పరిష్కారం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తిరుపతి జనసేన పార్టీ నాయకుడు కిరణ్ రాయల్ పులివర్తి నానిని కలిసారు. ఇంటింటికి తిరుగుతూనే ప్రజా సమస్యలపై చర్చించారు. పులివర్తి నాని, ఆయన కుటుంబ సభ్యులు చేస్తున్న పోరాటం వృధా కాదని కిరణ్ రాయల్ అన్నారు. 2019లో ఓటమి పాలైన నిత్యం ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న పోరాటాలు ఆదర్శనీయమని కొనియాడారు. చంద్రగిరి చరిత్ర తిరగ రాయబోయేది పులివర్తి నానినే అని అన్నారు. జనసేన మద్దతు సంపూర్ణంగా ఉంటుందని కిరణ్ రాయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుపతి రూరల్ జనసేన అధ్యక్షులు వెంకట్ రాయల్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న స్పందన సమస్యలు పెండింగ్ ఉండరాదు : కమిషనర్ హరిత

**తిరుపతి, జనవరి 2 (శ్రీచక్ర) :**

తమ సమస్యలను పరిష్కరించాలని జగనన్న స్పందన కార్యక్రమానికి పిర్యాధులు చేస్తున్న ప్రజలందరి సమస్యలను పరిశీలించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, పని పూర్తి అయినట్లు స్పందన కార్యక్రమానికి అప్ లోడ్ చేయాలని, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో జగనన్న స్పందన పిర్యాధులు పెండింగ్ వుండరాదని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం అన్ని విభాగాల అధిపతులతో ప్రత్యేక సమావేశాన్ని కమిషనర్ నిర్వహించారు. జగనన్న స్పందన సమస్యలను, అదేవిధంగా డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులను ఆలస్యం కాకుండా పరిష్కరించాలన్నారు. వై.ఎస్.ఆర్ ఫింక్షన్ కానుక ఉత్సవాలను బుధవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, ఈ నెల 8 వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్న విషయాన్ని కమిషనర్ ప్రస్తావిస్తూ తిరుపతి నగరంలో మూడవ తేది బుధవారం సాయంత్రం సమీప పది వార్డులకు కలిసి జీవకోనలో నిర్వహించే ఫింక్షన్ కానుక ఉత్సవాలకు లబ్ధిదారులను ఆహ్వానించడం చేయాలని, అక్కడ అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా నిర్మాణాల్లో వున్న జగనన్న ఇళ్ళ వద్దకు లబ్ధిదారులను తీసుకెల్లి జియో ట్యాగింగ్ వేయించాలని, ఇందుకు లబ్ధిదారులకు సమాచారం ఇచ్చి, వారిని వారి ఇంటి నిర్మాణాల వద్దకు పంపిస్తే, హౌసింగ్ అధికారులు జియో ట్యాగింగ్ చేయిస్తారని కమిషనర్ వివరించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తూనే వుండాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ వైద్య శిబిరాలకు చిక్సితలు అవసరమైన వారిని జనవరి 3 నుండి జూన్ 30 వరకు జరిగే మెడికల్ క్యాంపులకు పంపించేందుకు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల సహకారంతో కృషి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ రాధిక, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికారి శ్రీనివాస రావు, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, ఆర్.ఐలు, సూపర్డెంట్లు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా అంతర్ కళాశాల విశ్వవిద్యాలయ మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక

**దెందులూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**



సౌత్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ మహిళా క్రికెట్ పోటీలకు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం మహిళా క్రికెట్ జట్టు ఎంపిక మంగళవారం శ్రీ సీతా రామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతనియల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధి లోని ఐదు జిల్లాల నుండి 50 మంది మహిళా క్రికెట్ క్రీడాకారులు ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్నగా లోని అత్యంత ప్రతిభ కనబరిచిన 16 మంది మహిళా క్రీడాకారులను ఎంపిక చేశారు. మండలంలోని గోపన్నపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతనియల్ ఆధ్వర్యంలో ఆదికేవి నన్నయ యూనివర్సిటీ మహిళా క్రికెట్ జట్టు 21 మంది నీ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోటే నాగ మల్లేశ్వరి కుమార్ బాబు, ఆధ్వర్యంలో ఎంపిక కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ మరడాని అచ్యుతరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాకి సుబ్బారావు, ఆదిరెడ్డి సత్యనారాయణ. కాకా సుబ్బారావు, పరిశీలకులు మెర్సన్ రాజ, సెలెక్టర్స్ మహమ్మద్ అబ్దుల్ హకీం పాష, ఎస్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు మండలం అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దాం

**దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని**

**దెందులూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**



దెందులూరు నియోజకవర్గం లోని దెందులూరు మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఆదర్శ నియోజవర్గ తీర్చిదిద్దేందుకు అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని దెందులూరు మండలం వైసిపి అధ్యక్షుడు. శ్రీరామవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ కామిరెడ్డి నాని అన్నారు. మంగళవారం శ్రీరామవరం గ్రామంలోని నాని కార్యాలయం లో నూతన సంవత్సర సందర్భంగా దెందులూరు తాసిల్దార్ వి నాంచా రయ్య, ఎంపీడీవో భీమరాజు, ఉపాధి హామీ ఏపీవో దశరథ రామ్, వెలుగు ఏపిఎం వేణుగోపాల్ పలువురు మండల శాఖ ప్రభుత్వ అధికా రులు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, సహ కార సంఘం బ్యాంక్ అధ్యక్షులు నానికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం దెందులూరు మండల పరిధిలో ఉన్న సమస్యలను, అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికలపై అధికారులతో నాని చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం

**రామచంద్రపురం, జనవరి 2 (శ్రీచక్ర) :**



రానున్న రోజుల్లో తెలుగు దేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డి సుబ్రమణ్యం హామీ ఇచ్చారు. ఈమేరకు మంగళవారం రామచంద్రపురం మండలం చోడవరం బైపాస్ రోడ్ లో రెడ్డి సుబ్రహ్మణ్యం నివాసం వద్ద నియోజకవర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జర్నలిస్ట్ లను రెడ్డి సుబ్రహ్మణ్యం ఘనంగా దుశ్శాలువాతో సత్కరించి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జర్నలిస్ట్ లకు అక్రిడేషన్, బస్సు పాస్ లు,ఇళ్ళ స్థలాలు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం పలు రకాల ఐటమ్స్ తో విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.

## నిరాశ్రయులకు తోడుగా ఉందాం : డాక్టర్ చప్పిడి

**కరప, జనవరి 2 (శ్రీచక్ర) :**

నిరశ్రాయులకు ప్రతీఒక్కరూ అండగా ఉండాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ తూరంగి గ్రామం నందు గల జనావళి వృద్ధాశ్రమం నందు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వహక కార్యదర్శి, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిధిగా క్లబ్ వైస్ గవర్నర్ ఆలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో గల వృద్ధులకు ఉచిత మధుమేహ రక్త పోటు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేసారు. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మమని చివరి రోజుల్లో ఎటువంటి ఆధారం లేక ఆశ్రమాలలో ఉంటున్న వృద్ధులకు, అనాధలకు మనమందరం తోడుగా ఉండాలని కోరారు. వైస్ గవర్నర్ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమంలో నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, అలై వనుం ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



**గూడూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

గూడూరు రెండో పట్టణం నర్సింగరావుపేటలో బిజెపి అర్బన్ మండలాధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో అయోధ్యలో ఈనెల 22వ తేదీన జరగనున్న శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటిం టికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కరపత్రం, అయోధ్య మందిరం ఫొటో, అక్షింతలు పంపిణీ చేశామన్నారు. ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ లైవ్ లో చూడవచ్చున్నారు. ఈ సందర్భంగా 22 వ తేదీన ప్రతి ఇంటిలో రాముని విగ్రహం ముందు శ్రీరామ జయరామ అంటూ జపం చేస్తూ దీపారాధన చేసి, అక్షింతలతో శ్రీరాముని ఆశీర్వాదం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం జనవరి 5వ తేదీ వరకు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు శ్రీ గురు గుహ గారు, శ్రీరామ భక్త బృందం కోటేశ్వరరావు, శ్యామ్ సుందర్ రాజు, సాయి, నరసింహులు, హైమావతి,సుమతి, రమాదేవి, ప్రమీల, రెడ్డమ్మ, వెంకటేశ్వరి తదితరలు పాల్గొన్నారు.

## గూడూరు ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు



**గూడూరు రూరల్, జనవరి 2 (శ్రీచక్ర) :**

వైకాపా సీనియర్ నేత జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి ఎంపీటీసీలు వైకాపా నేతలు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్‌ను మంగళవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలో" వైకాపా సీనియర్ నేత జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు రెడ్డి ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయనను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు గూడూరు నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి పనులను తుఫాన్ సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను కంటికి రెప్పల కాపాడినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట ఎంపీటీసీలు బి వెంకట రెడ్డి జి మంజుల సురేష్ రెడ్డి ధనుంజయ రెడ్డి చల్లా తిరుపలయ్య నన్నూరు రాజశేఖర్ మనుబోలు శివారెడ్డి పి చరణ్ కే చిరంజీవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ప్రకటించడంతో హర్షం వ్యక్తం సర్పంచ్ రామచంద్రారెడ్డి

**తిరుచానూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**



చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు %ఽ% తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నీ చంద్రగిరి ఎమ్మెల్యేగా హార్షం వ్యక్తం చేసిన తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు చేశారు.

# నేడే కలెక్టరేట్ ముట్టడి

**జిల్లా నాయకులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**పిలుపునిచ్చిన జిల్లా కార్యదర్శి రెహానా బేగం అధ్యక్షురాలు సుజాతమ్మ**

**అంగన్‌వాడీ నాయకులు మట్టే హరి నారాయణ నాయకురాలు షేక్ రజియా**



**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి2 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలో మంగళవారం నాడు యధావిధిగా అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రెహానా బేగం అధ్యక్షురాలు సుజాతమ్మ మండల అధ్యక్షులు రజియా కార్యదర్శి హరి నారాయణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 22 రోజులుగా సామూహిక నిరసన వివిధ రూపాల్లో తెలియజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కు చీమకుట్టినట్టు లేదని అందువలన ఆందోళన ఉదృతం చేయాలని అన్నారు. జనవరి మూడో తారీకు అనగా 3/1/2024న కలెక్టరేట్ ముట్టడికి జిల్లా నాయకత్వం పిలుపునిచ్చిందని అందువలన మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు ఆయాలు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం లేచిన తర్వాత నుంచి అంగన్వాడీ పిల్లలను తీసుకొని వచ్చినప్పటి నుంచి సాయంత్రం దాకా వారి ఆలనా పాలనా చూస్తూ నిత్యం కంటికి రెప్పలాగా కాపాడుతూ కష్టపడుతున్న మనకు ప్రభుత్వం జీతాలు పెంచక చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంలో గత కొద్ది రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం తీరని అన్యాయం అని అన్నారు. గత ప్రభుత్వాలు తమ డిమాండ్లు పరిష్కరించడం కోసం సమ్మెకు దిగినప్పుడు ప్రభుత్వం సమ్మెకు చెందిన నాయకులతో చర్చలు జరిపి ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించుటకు కృషి చేసేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. అందువల్ల తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నిరసన చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ డిమాండ్లు జీవో రూపంలో తెలియజేస్తే సమ్మె విరమిస్తామని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభం

**జిల్లా కలెక్టర్. హరి నారాయణ వెల్లడి**





**సంగం, జనవరి2 (శ్రీచక్ర) :**

జిల్లాలోని జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత లాంచనంగా ప్రారంభం అయిందని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ వెల్లడించారు. మంగళవారం సంఘం మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మంగళవారం నుండి రెండో విడత జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతున్నదని ఇందుకు సంబంధించిన క్యాంపు కార్యాలయాలను ఆయన తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం 17 క్యాంపు కార్యాలయాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సంఘం మండలంలోని దువ్వూరు గ్రామ పంచాయతీలో సచివాలయం రెండు ఆయన పరిశీలించటం జరిగిందని అన్నారు. పేద ప్రజల కోసం ఏర్పాటు చేసే ఈ కార్యక్రమంలో నిరుపేదలైన వారికి అనేక రకాల పరీక్షలు నిర్వహించి ఆ రోగాలకు సంబంధించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంగం మండలం, దువ్వూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన జరిగిందని అన్నారు. అనంతరం సంగం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ఉన్నటువంటి వైద్య సేవలపై అక్కడ పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాసులు రెడ్డిని వివరాల అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అవసరమైనటువంటి సూచనలు సలహాలు ప్రజల పట్ల అప్రమత్తం ఎలా ఉండాలని సూచించారు. సంగం వైద్యశాలలో ఇద్దరు డాక్టర్లు ఉన్నారని ఒకరమాత్రం క్యాంపుల పనిమీద గ్రామీణ ప్రాంతాలలో తిరిగేందుకు ఉపయోగపడాలని అన్నారు. మరో వైద్య అధికారి పిహెచ్ లోనే ఉండి వచ్చినటువంటి నిరుపేదాలకు వైద్యం అందించాలని తెలిపారు. సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరుపేదలకు సంబంధించి 60 రకాల టెస్టులు చేయించుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ సదుపాయం ఈ వైద్యశాలలో ఉన్నందున నిరుపేదలైన వారు అనేక రోగాలకు సంబంధించి టెస్టులు చేసుకోవచ్చని అన్నారు. జిల్లాలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ వైద్య సేవలను ఉపయోగించుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పెంచలయ్య, స్థానిక వైసీపీ నేత రఘునాథ్ రెడ్డి, తహాశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ గోపి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడితే వేటు తప్పదు

**జాయింట్ కలెక్టర్ వెల్లడి**



**సంగం, జనవరి2 (శ్రీచక్ర) :**

ప్రజా పంపిణీ వ్యవస్థలు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాద్. హెచ్చరించారు. సంగం మండలం, సంగం గ్రామంలో ఎండియు నంబర్ 6 నందు జరుగుతున్న రైస్ పంపిణీని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ తనిఖీ చేసి లబ్దిదారులకు ఆపరేటర్‌కు తగు సూచనలు ఇవ్వడమైనది. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. ప్రజా పంపిణీ వ్యవస్థలు అక్రమాలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నాగరాజు.. రెవెన్యూ శాఖ డిడి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు చివరి నాలుగు రోజుల సమయం మాత్రమే

**విలేకరులకు నివాస స్థలాలు.. ఈనెల 6 గడువు**

**సంగం, జనవరి2 (శ్రీచక్ర) :**

6 జనవరి, 2024తో గడువు ముగుస్తున్నందున అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 535 లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారి దరఖాస్తులను, నిర్దేశించిన వయస్సు, సరైన సమాచారం పొందుపరచని, మీడియాలో పనిచేసిన అనుభవ పత్రాలు పొందుపరచక పోవడం, సరైన అర్హతలు లేకపోవడం వంటి అంశాలకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న 935 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు మరో అవకాశం కల్పించామన్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందన్నారు. వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికి 79 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ధృవీకరణ కోసం పెండింగ్ లో ఉన్నాయని, వాటి వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీని రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఏర్పాటు చేశామని కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. సంబంధిత కమిటీలు ఆయా జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించాయని తెలిపారు. రెవెన్యూ శాఖ వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అర్హులైన అక్రిడిటేడ్ జర్నలిస్టులందరూ 6 జనవరి, 2024 వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలను ప్రతి ఒక్క జర్నలిస్టు పొందాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సూచించారు.

## కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో.. ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రధం వైద్య సేవలు

**స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం గోపి, ఏనుగంటి చిన్న కొండయ్య, కామేపల్లి శ్రీనివాసులు తదితరులు ఆధ్వర్యంలో**

**ఉదయగిరి వరికుంటపాడు, జనవరి2 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని జడదేవి పంచాయతీలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించి నియోజకవర్గంలో 224వ రోజు ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం వైద్య సేవలు అందించారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో అనేక గ్రామాలు వైద్య సేవలు అందించి ఎందరో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్థులకు ఉచితముగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అయితే మంగళవారం నాడు జడదేవి గ్రామస్తులకు వైద్య సేవలు అందించుటకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ యొక్క వైద్య సేవలను సుమారు 160 మంది గ్రామస్థులు డాక్టర్ ను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి అవసరమైనటువంటి మందులను కూడా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ నియోజకవర్గంలో ట్రస్ట్ ను ఏర్పాటు చేసిన నాటి నుంచి పేద బడుగు బలహీన వర్గాలకు అందరికీ వివిధ రూపాలుగా చేయూత అందిస్తూ నియోజకవర్గ ప్రజలను చిరస్థాయిగా నిలుస్తున్నారని కొనియాడారు. వింజమూరు పట్టణంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడం, తోపుడు బండ్లు స్వయం ఉపాధి కొరకు అనేక మందికి నియోజకవర్గంలో అందించి ఉపాధికి చేయూతనందిస్తున్నారని అన్నారు. అలాగే టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్, అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం, ఇలా అనేక విధాలుగా నియోజకవర్గంలో సేవలందిస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఆయన చేపడుతున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మక్కిన వెంకటరత్నం, గుర్రం పుల్లయ్య, గుమ్మల్ల చిన్న చెంచయ్య, కర్నాటి నాగయ్య, కుందూరు చిన్నవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్రవాడ వెంగమాంబ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు దాతృత్వం

### పచ్చవ వెంగళరావు మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ సభ్యులు రాకేష్ పలు సేవా కార్యక్రమాలు

**ఉదయగిరి/దుత్తలూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

దుత్తలూరు మండలంలోని నర్రవాడ వెంగమాంబ జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం నాడు పచ్చవ వెంగళరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తదితర ఉపకరణాలు దాతృత్వం చేశారు.గతములో పిల్లలకు పుష్టికారమైన ఆహారం అందించుట, వ్రాయటానికి పుస్తకాలు అందించుట, ఫిజిక్స్ టీచర్ కి నేల జీతం అందించుట తదితర కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా నర్రవాడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం నాడు పిల్లలకు స్టడీ మెటీరియల్స్, జామెట్రీ బాక్స్, పాడ్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల ఆయుధం ఒక్క చదువు అని, పిల్లలు అందరూ బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు, గురువులకు, స్కూల్ కు మరియూ ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు. విద్య ద్వారా ఎంతటి ఉన్నత శిఖరాలు అయినా అధిరోహించని తెలిపారు. అందువలన ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. అనంతరం హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి మాట్లడుతూ స్కూల్ పిల్లల ప్రగతికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. దాతలు ఎక్కువగా వచ్చి పాఠశాల సదుపాయాలు మరియు పిల్లల పురోగతికి సహాయం చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లి కనకమ్మ, రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అక్రమాలకు అడ్డే లేదు

### అనుమతులు లేకుండా గ్రావెల్ తరలింపు

### చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు

**సంగం, జనవరి 2 (శ్రీచక్ర) :**

ఎన్‌హెచ్ రోడ్డు పక్కన ఇరిగేషన్ కాలవ గట్టుపై ఆక్రమణదారులు ఇష్టానుసారంగా ఆక్రమించుకొని నివాసాలు కడుతుంటే స్థానిక ఇరిగేషన్ శాఖ అధికారులు చూసి చూడనట్లు పట్టినట్లు. వ్యవహరించు తీరు పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మంగళవారం జరిగిన ఈ సంఘటనలో ఒకపక్క రోడ్డులో ప్రమాదాల జరుగుతుండగా. మరోపక్క రైతులకు ఎంతో ఉపయోగకరంగా పారుదల కాలవ గట్టుపైన ఆక్రమణదారుడు ఆక్రమించుకొని సదను చేసుకుంటే అక్కడ పనిచేస్తున్న ఇరిగేషన్ సిబ్బంది కూడా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దువ్వూరు గ్రామంలోని ఎన్హెచ్ రోడ్డు పారుదల కాల్వ ఉన్నది. కాలవ గట్టుమీద ఓ వ్యాపారస్తుడు తన చాపలు కొనుగోలు చేసుకునేందుకు కేంద్రం ఏర్పాటు చేయాలని భారీ స్థాయిలో ఆక్రమణ చేసుకొని ఉన్నారు. ఈ రోడ్డుపైన జిల్లా అధికారులు తిరుగుతూ కూడా పట్టి పట్టనట్లు వ్యవహరించి తీరు పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి పైనే ప్రతి ఒక్క



జిల్లా అధికారి నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఈ రోడ్డుపైన పోతూ చేస్తున్న పనులను చూస్తూ చోద్యం చూస్తున్నట్లు ఉన్నారని సానికులు తెలుపుతున్నారు. మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఒకపక్క. జాయింట్ కలెక్టర్ మరో పక్క సంఘం మండలంలోన విస్తృతంగా పర్యటించిన అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారులైన స్పందించి ఈ అక్రమాలను ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

# వెట్టిచాకిరి చేయిస్తుంది

**తిరుపతి, జనవరి 2 (శ్రీచక్ర) :**

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెండు దశా బ్దాలుగా ప్రభూత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుం డా వెట్టి చాకిరీ చేయిస్తు కూటికీ,గూడుకీ అవస్థలు పడుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని గత 14 రోజులు నుంచి నిరసనలు చేస్తున్నా అధికార ప్రభుత్వం పట్టి పట్ట నట్టు వ్యవహరిస్తుంది.సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తా మని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఆచరణలో పెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు.

**చట్టాలు ఆచారణ ఎక్కడా !..**

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు చెబుతున్న అమలు చేయడంలో ప్రభుత్వ యం త్రాంగం సంవత్సరాలుగా కాలాయపన చేస్తు వారికి కూడు...గూడు లేకుండ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగులకు రూ 10 లక్షలు జీవిత బీమా రూ 5 లక్షలు ఆరోగ్య బీమా కల్పించాలి సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేసిన ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఆది ఆచరణలో పెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టాలను తుంగలో తొక్కుతుందని మండిపడ్డారు.

**రెండు దశాబ్ధాలుగా వెట్టిచాకిరి..**

గత 19 సంవత్సరాలుగా సీఆర్పీలు కాంట్రాక్టు ఉద్యోగులు ఉపాధ్యాయ బాధితుల్లో విధులు నిర్వస్తున్నారు. అందరికీ విద్య అందించడం కోసం వీరి పాత్ర ముఖ్యమైనది. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయలని నిరసన చేస్తున్న పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. ఉద్యోగంలో మరణించిన వారిని ప్రభుత్వాలు ఆదుకున్న దాఖలాలు లేవని వారి జీవితాలు అనా.. ధలుగా మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్ట్ టైం ఇన్స్టక్టర్గా కేవలం సంవత్సరానికి 10 నెలలు వేతనం మాత్రమే ఇస్తున్నారు. 12 నెలల వేతనం ఇవ్వాలని గీయపెట్టి ఆరుస్తున్నా పట్టించుకునే వారు లేరన్నారు.అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసేయడం జరుగుతుంది.వారిని ఒకేషనల్ టీచర్లుగా గుర్తించాలన్నారు.

**ప్రభుత్వ స్కీములన్నీ వర్తించాలి..**

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన ఉద్యోగులకు రూ 5 లక్షలు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ 20 లక్షలు.ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈ ఎస్ ఐ,లైఫ్ ఇన్సూరెన్స్ ,ట్రావెలింగ్ అలవెన్స్ ,ప్రభుత్వ స్కీములన్నీ వర్తించాలని కోరారు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష మరియు ఐక్య కార్యాచరణ సమితి, తిరుపతి జిల్లా.తిరుపతి జిల్లాలోని 34 మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్నటువంటి సమ్మె 14 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలోని శ్రీకాళహస్తి, వరదయ్యపాలెం, వడమాల పేట, చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు శ్రీమతి భువనేశ్వరి, సరస్వతి పద్మావతి, లలిత కుమారి దీక్షా శిబిరానికి విచ్చేసి వారి యొక్క సంపూర్ణ మద్దతును తెలియజేశారు మీరు.చేయుచున్నటువంటి సమ్మె కారణంగా ప్రభుత్వం మీ న్యాయమైన కోరికలను తీర్చే విధంగా క్షేత్రస్థాయిలో మా యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని మేము కూడా ప్రభుత్వానికి మీ నుంచి వచ్చిన వినతుల మేరకు మీ యొక్క డిమాండ్లను తీర్చే విధంగా నివేదికలు పంపిస్తాము అని చెప్పడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు ఎస్ ఎస్ ఏ కుటుంబ సభ్యులందరూ దీక్షా శిబిరంలో ఉరితాళ్ళను వారి మెడలకు బిగించుకొని వినూత్న రీతిలో నిరసనను తెలియజేశారు మరి. ఉరితాళ్లను భగ్నం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ 400 మంది పైగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రాణహాని ఉందని ఆందోళన



### వ్యక్తం చేసిన మాజీ డిఎంహెచ్ఓ డాక్టర్ మాశిలామణి

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 2 (శ్రీచక్ర) :**

వింజమూరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు విశ్రాంత డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే మాశిలామణి కొంతమంది అవమానాల గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ వైద్యునిగా అనేక మండలాలలో వైద్య సేవలు అందించి అప్పట్లో ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాన్ని నిర్దేశించిన నూరు శాతం లక్ష్యాన్ని సాధించానాని తన సేవలకు గుర్తుగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ప్రతిభా అవార్డులను ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చేత అందుకోవడం జరిగిందన్నారు. అలాగే జిల్లా వైద్యాధికారిగా పని చేసి రిటైర్మెంట్ అయిన తర్వాత వింజమూరులో నివాసాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఒక వైద్యశాలను కూడా ఏర్పాటు చేశానన్నారు. అనేక మందికి తక్కువ ఫీజుతో నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నప్పటికీ ఇటీవల మండల పరిషత్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం హిందూ నగర్ లో చేపట్టిన సమయంలో నేను నిర్మించుకున్న ఇంటి వరకు రోడ్డు వేయకుండా ముందున్న రెండు ఇల్లు వరకు వేసి వదిలేశారు అన్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ , ఎస్పి కు విన్నవించుకున్నానని అన్నారు. అలాగే నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి దృష్టికి కూడా తనకు జరిగిన అవమానాన్ని తీసుకెళ్లారన్నారు. ఎవరు కూడా తనకు న్యాయం చేయ లేదని దాంతో డిసెంబర్ 31న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు హిందూ నగర్ కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జీర్ణించుకోలేని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నల్ల ఆయిలు సిమెంటు పాలు కలిపి తమ కుటుంబ సభ్యులు ఉన్న ఫోటో పై పోసి మరింతగా అవమానించారన్నారు. ఈ సంఘటనలు ఆలోచిస్తే మా కుటుంబానికి ప్రాణ హాని ఉందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సదరు విషయం పై వింజమూరు ఎస్సై కు కావలి డిఎస్పి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇక నైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించి గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకొని నాకు నా కుటుంబ సభ్యులకు ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఫిర్యాదు లో కోరినట్లు ఆయన అన్నారు.

# ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ విద్యుత్ శాఖ ఏఈ, లైన్ మెన్



**ఉదయగిరి/జలదంకి, జనవరి 2 (శ్రీచక్ర) :**

జలదంకి మండలంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విద్యుత్ శాఖ ఏఈ,లైన్ మెన్ పై ఏకకాలంలో చేపట్టగా వారు 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. మండలంలోని తిమ్మ సముద్రం గ్రామానికి చెందిన దివి నరసింహారావు అనే రైతు గత ఎనిమిది నెలలుగా వ్యవసాయం కనెక్షన్ కోసం తిరుగుతుండగా రైతు దగ్గర ముప్పై వేలు డిమాండ్ చేసిన ఏఈ చంద్రశేఖర్, లైన్ మెన్ అశోక్ రెడ్డి దీంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా పథకం ప్రకారం రైతు నరసింహారావు మండలంలోని విద్యుత్ కేంద్రంలో ఏఈ,లైన్ మెన్ లకు ఇరవై వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడేళ్ల జర్నీలో అన్నీ విజయాలే



సినీ ప్రవేశం ఆనందంగా ఉందన్న రష్మిక

పాత్ర ఏదైనా..పరకాయ ప్రవేశం చేయడం..పక్కింటి అమ్మాయిలా మెప్పించడం ఆమె నైజం. అందుకే అతి తక్కువ సమయంలో నేషనల్ క్రష్‌గా అందరి మదిలో నిలిచిపోయింది రష్మిక మందన్నా. కన్నడ 'కిరాక్ పార్టీ'తో హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టిన రష్మిక 'ఛలో' సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగింట అతి తక్కువ సమయంలో స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంది. చక్కని విజయాలు అందుకుంది. 'పుష్ప' చిత్రం సక్సెస్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది. ప్రస్తుతం తెలుగులో అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఉంది. ఇటీవల 'యానిమాల్'తో బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని అందు కుంది. రష్మిక సినీరంగంలోకి అడుగుపెట్టి ఏడేళ్లను విజయవంతంగా పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది. 'నా ఈ సినీప్రయాణంలో కొన్నిసార్లు వెనక్కితిరిగి చూసుకుంటే.. ఇదంతా ఎలా, ఎప్పుడు, ఎందుకు జరిగిందనిపిస్తోంది. సినిమా రంగంలోకి రావడం ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ జీవితం కోసమే ఎన్నో కలలు కన్నాను. మంచి జీవితం కోసం పరుగులు తీస్తూనే ఉన్నాను. కానీ, సరైన వ్యక్తులు తోడుగా ఉండటం వల్ల ఆలోచించి అడుగులు వేయగలుగు తున్నాను. కలలు కంటూ పెరిగిన నేను సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నాను. ఇలా లిటిల్ గర్ల్ తన కలల కోసం ఎదిగింది' అంటూ ఇనస్టాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం 'పుష్ప2', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'ఛావా', 'రెయిన్‌బో' చిత్రాల్లో నటిస్తోంది రష్మిక.

# చెట్టాపట్టాలేసుకుంటున్న సిద్ధార్థ్, అదితి రావు

## వెకేషన్ ట్రిప్ ఫోటోలతో నెట్టింట చర్చ



సిద్దార్థ్, అదితి రావు హైదరి మధ్య కుచ్ కుచ్ హోతా హై అని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ కలిసి అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహా సముద్రం' చిత్రంలో నటించారు. అప్పుడే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని ప్రచారం నడుస్తోంది. ఓ సందర్భంలో అలాంటిది ఏమీ లేదంటూ సెలవిచ్చారు. కానీ తరచూ పార్టీలకు, షికార్లకు వెళ్తూనే కనిపించారు. హిట్ పాటలకు రీల్స్ కూడా చేశారు. ఇద్దరూ కలిసి ఎన్నోసార్లు కెమెరాకు చిక్కారు. తాజాగా మరోసారి ఈ జంట వార్తల్లో నిలిచారు. తాజాగా అదితీరావు హైదరీ సిద్దార్థ్‌తో ఉన్న ఫొటోను షేర్ చేసి 'హ్యాపీ బ్లెస్డ్ గ్రేట్‌ఫుల్' అని పోస్ట్ చేసింది. 'మ్యాజిక్ చేయాలంటే.. ఆనందం, ప్రేమ, నవ్వులు, ఇంద్రదనస్సు..ఉండాలి. ఇవన్నీ నీతోనే సాధ్యం అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు ఇద్దరి మధ్య ఉన్న లవ్‌స్టోరీని అఫీషియల్‌గా చెప్పారనే ఊహాల్లో ఉన్నారు. ఇంతకీ సిద్దార్థ్, అదితీల మధ్యనున్న ప్రేమకు ఇది అఫీషియల్ అనౌన్స్ మెంట్ అనుకోవచ్చా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో సిద్దార్థ్‌తో డేటింగ్‌పై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ అలాంటిడి ఏమన్నా ఉంటే నేనే చెప్తానంటూ మాట దాటవేసింది. అయినా నేనేం చెప్పినా చివరకు మీకు నచ్చినట్లుగానే ఊహించుకుంటారుగా అని కౌంటర్ కూడా వేసింది. బొమ్మరిల్లు హీరోగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్రవేసుకున్న సిద్దార్థ్ 2023లో చిన్నా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. సమ్మోహనం, మహాసముద్రం, వీ సినిమాలతో అందరికీ హాయ్ చెప్పింది అదితీరావ్ హైదరి.ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ సిద్దార్థ్‌తో కలిసి చక్కర్లు కొడుతూ.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన బాయ్ ఫ్రెండ్ సిద్దార్థ్‌తో కలిసి న్యూ ఇయర్ వెకేషన్ ట్రిప్ వేసింది. ఇంతకీ ఈ ఇద్దరు ఎక్కడికెళ్లారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ లో ఉండగా.. ఈ ఫొటోలు మాత్రం నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. మొత్తానికి ఈ క్రేజీ యాక్టర్లు 2024 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తమ రిలేషన్‌షిప్‌ను ఇలా అధికారికంగా ఫైనల్ చేశారంటూ ఇప్పుడు నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్.

# జపాన్ భూకంపం కలచివేసింది

## అక్కడ దేవర షూట్ పూర్తి చేసుకున్న ఎన్టీఆర్



జపాన్‌లో సంభవించిన వరుస భూకంపాల ఘటనపై యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్త ఏడాదికి ప్రజలందరూ స్వాగతం పలుకుతున్న వేళ జపాన్ ప్రజలు గుండెల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. జపాన్‌లో షూటింగ్ ముగించుకొని సోమవారం రాత్రి తారక్ హైదరాబాద్ చేరుకున్నారు. వారం రోజులపాటు అక్కడ 'దేవర' చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సినిమా చిత్రీకరించిన ప్రాంతంలో భూకంపం రావడం తన హృదయాన్ని కలచివేసిందని.. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకోవాలని తారక్ ట్వీట్ చేశారు. "జపాన్ నుంచి ఇవాళే ఇంటికి వచ్చాను. అక్కడ భూకంపం గురించి తెలిసి షాక్ అయ్యాను. గత వారం అంతా అక్కడే ఉన్నాను. భూకంపం బారిన పడిన ప్రజల గురించి తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది. వాళ్ళు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. జపాన్ ప్రజలందరూ ధైర్యంగా ఉండండి' అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. సోమవారం జపానలో దాదాపు 21 సార్లు భూమి కంపించడంతో పశ్చిమ ప్రాంతం అస్తవ్యస్తం అయింది. ఆరుగురు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తారక్ దేవర చిత్రంతో బిజీగా ఉన్నారు. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. కొరటాల శివ దర్శకుడు. ఏప్రిల్ 5న ఈ చిత్రం విడుదల కానుంది.

# కెప్టెన్ మిల్లర్‌గా వస్తోన్న ధనుష్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ కెప్టెన్ మిల్లర్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో ధనుష్ టైటిల్ రోల్ పోషిస్తుండగా.. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కెప్టెన్ మిల్లర్ ఫస్ట్ సింగిల్ కిల్లర్ కిల్లర్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ధనుష్ కెప్టెన్ మిల్లర్‌గా ఎర్రటి స్కార్ఫ్ కట్టుకొని చేతిలో తుపాకీతో అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా కెప్టెన్ మిల్లర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ అందించింది ధనుష్ అండ్ టీం. ఈ సీజన్ బిగ్గెస్ట్ ఈవెంట్.. కెప్టెన్ మిల్లర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో రేపు సాయంత్రం 6 గంటల నుంచి షురూ కానుంది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ.. వీడియో రిలీజ్ చేశారు మేకర్స్. ఇప్పుడీ వీడియో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. యాక్టింగ్ మాన్‌స్టర్ ధనుష్.. కెప్టెన్ మిల్లర్ ॣ÷నీనీట ঃజీబిర (రక్తపాతం) ఆన్ ది వే అంటూ ఇప్పటికే నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ధనుష్ కామ్రేడ్ అవతార్‌లో సమరానికి అందరినీ మేల్కొలుపుతున్నట్టుగా ఉన్న కెప్టెన్ మిల్లర్ లుక్ ఇప్పటికే సోషల్ విం ాడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్ఆర్ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది. పొంగల్ కానుకగా జనవరి 2024లో రిలీజ్ కానుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**